ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 23 అక్టోబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 208 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సీయోల్‌లో కొనసాగుతున్న మంత్రుల పర్యటన


హాన్‌నది పునరుజ్జీవ ప్రాజెక్టు సందర్శన



# ఎన్‌ఐసికి ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యత

- మూడేండ్ల పాటు నిర్వహణ బాధ్యత
- పనితీరు బాగుంటే మరో రెండేళ్ల పెంపు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సర్కారు
- ఈ నెల 29తో ముగియనున్న ప్రస్తుత సంస్థ గడువు
- ఈ నెల 25న సెక్రటేరియట్ లో జాయింట్ మీటింగ్

**హైదరాబాద్,అక్టోబర్22(అక్షరం న్యూస్):** ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ ఎన్‌ఐసీకి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని వ్యవసాయ భూముల లావాదేవీల అంశాన్ని మూడేండ్ల పాటు నిర్వహించాలని సూచించింది. పనితీరు బాగుంటే మరో రెండేండ్లు పెంచుతామని ఉత్తర్వుల్లో వివరించింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 అక్టోబర్ 29న ధరణి పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. నిర్వహణ బాధ్యతను టెర్రా సీఐఎస్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీకి అప్పగించింది. వ్యవసాయ భూముల అమ్మకం, కొనుగోళ్లు అన్నీ ధరని పోర్టల్




## పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ సెంట్రల్ హాల్

- కెటిఆర్ ఇఆర్ని వద్దకు వెళ్లడం జోక్
- ఫోన్ ట్యాపింగ్‌లో బండారం బయటకపడక తప్పదు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి




## సవాళ్ల సమయంలోనూ అభివృద్ధి బాట

నూతన అవకాశాలను అందిపుచ్చుకుంటున్న భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి



## రష్యాలో బ్రిక్స్ దేశాల సదస్సు

రష్యాకు చేరుకున్న ప్రధాని మోడీ



# కేటీఆర్‌కు రాజకీయ పరిజ్ఞానం ఉందా

## కేటీఆర్, హరీష్ రావు వక్రీకరిస్తున్నారు మండిపడ్డ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్22(అక్షరం న్యూస్):** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మాజీ మంత్రి కేటీఆర్ చిన్న పిల్లల్లా మాట్లాడుతున్నారని... కేటీఆర్‌కు రాజకీయ పరిజ్ఞానం ఉందా అని ప్రశ్నించారు. సీఎం ఏం చేసినా దాన్ని చెడుగా కేటీఆర్, హరీష్ రావు వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా కన్ఫ్యూజ్ క్రియేట్ చేస్తోందన్నారు. కేటీఆర్ బాయిలర్ కోడి. మేము నాటు కోడి. కేటీఆర్‌ను కేసీఆర్ నాజూగ్గా పెంచారు. అయ్య పేరుతో రేవంత్ రెడ్డి సీఎం కాలేదు. ధక్కాముక్కీలు తిని రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. కేటీఆర్ రాజకీయం నేర్చుకోవాలంటే రేవంత్ రెడ్డి దగ్గరకి పోయి క్లాస్‌లు తీసుకోవాలని అంటూ హితవుపలికారు. దామగుండం 360 మీటర్ల ఎత్తు ఉండి.. అక్కడ నుంచి సిగ్నల్స్ పంపడానికి ఎటువంటి ఇబ్బందులు లేకపోవడంతో పాటు అనేక సానుకూలతలు ఉండటంతో అక్కడ రాడార్ ఏర్పాటు చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఎత్తు ఉంది కాబట్టి మనం సేఫ్ అన్నారు. బీఆర్ఎస్ దండుపాళ్యం గ్యాంగ్‌లా తయారయ్యిందని విరుచుకుపడ్డారు. కేటీఆర్ నంబర్ వన్ బేవకూఫ్ అంటూ విమర్శించారు. ఈ దేశంలో రాష్ట్రపతి ఢిల్లీ తరువాత వచ్చి నివసించేది హైదరాబాద్ అన్నారు. దేశ రక్షణ కోసం కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సీఎం ఇంప్లిమెంట్ చేశారన్నారు. దామగుండంలో రాడార్‌కు జీవో ఇచ్చిందే బీఆర్ఎస్ ప్రభుత్వం అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.



## నేడు వయనాడ్‌లో ప్రియాంక నామినేషన్

హాజరవుతున్న సోనియా, రాహుల్, ఖర్గే

నామినేషన్ కార్యక్రమానికి రేవంత్ రాక



## జీవన్ రెడ్డి అనుచరుడి హత్య దారుణం

జీవన్‌తో మాట్లాడానన్న పిసిసి చీఫ్ మహేశ్ కుమార్




## బుల్‌డోజర్ కూల్చివేతలపై మరోమారు సుప్రీం ఆగ్రహం

అక్రమ నిర్మాణాలు అయితే అభ్యంతరం లేదని వ్యాఖ్య



# ఎన్ఐసికి ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యత

ద్వారానే కొనసాగుతున్నాయి. ఈ పోర్టల్ లో ప్రస్తుతం 35 రకాల మాడ్యుల్స్ అందుబాటులో ఉన్నాయి. ప్రతి సమస్యకు ఇందుకు సంబంధించి రిజిస్ట్రేషన్ ఫీజులను ధరణి పోర్టల్ ఆన్?లైన్?లోనే వసూలవుతున్నాయి. భూ సమస్యల పరిష్కారానికి ఒక్కో అప్లికేషన్‌కు వెయ్యి రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. ఇప్పటి దాకా మొత్తం సుమారు 40 లక్షల లావాదేవీలు అయినట్లు సమాచారం. ప్రాథమిక సమాచారం నమోదులో జరిగిన అలసత్వం కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఎప్పుడో కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న భూములకు, గతంలో అమ్మినవాళ్ల పేర్లు రావడం, కొన్నిచోట్ల పట్టా భూములు ప్రభుత్వ, అసైన్డ్? భూములుగా నమోదవడం గమనార్హం. విస్తీర్ణంలో హెచ్చు, తగ్గులు.. పట్టాభూమి అయినప్పటికీ నిషేధిత జాబితాలో ఉండటం కూడా సమస్యాత్మకంగా మారింది. పేర్లు తప్పుగా నమోదు కావడం, కొందరు భూము లు అసలు ధరణిలోనే నమోదు గాకపోవడం గమనార్హం.ఈ నేపథ్యంలో గ్రామాల్లో భూ వివాదాలు పెరిగిపోయాయి. వాటిని పరిష్కరించేందుకు ధరణి పోర్టల్ ను సమూలంగా ప్రక్షాళన చేస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అధికారంలోకి రాగానే ధరణి ప్రక్షాళన కోసం సబ్ కమిటీ వేసి విచారణ చేపట్టింది. కాంగ్రెస్ సీనియర్ నేత ఎం.కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ పీటర్ అడ్వొకేట్ సునీల్, మాజీడిప్యూటీ కలెక్టర్ మధుసూదన్ సహా సీసీఎల్ఏ మెంబర్ కన్వీనర్ ధరణీ కమిటీలో సభ్యులు. ధరణీ సమస్యలు, పరిష్కారాలపై ఈ కమిటీ అధ్యయనం చేసింది.

ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతను ఎన్ఐసీకి అప్పగిస్తున్న నేపథ్యంలో ఈ నెల 25న సెక్రటేరియట్ లో జాయింట్ మీటింగ్ నిర్వహించనున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఈ సమావేశానికి ప్రస్తుతం పోర్టల్ నిర్వహిస్తున్న టెర్రా సీఐఎస్ టెక్నాలజీస్ కంపెనీ ప్రతినిధులతో పాటు, నూతనంగా బాధ్యతలు నిర్వర్తించనున్న ఎన్ఐసీ అధికారులు, సాంకేతిక నిపుణులు, తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ అధికారులు హాజరు కావాలని పేర్కొన్నది. ఆ రోజు ఉదయం 11 గంటలకు సచివాలయంలో గ్రౌండ్ ఫ్లోర్ లోని రూం నంబర్ 22లో ఈ జాయింట్ మీటింగ్ ఉంటుందని వివరించింది. టెరాసిస్ నుంచి ఎన్ఐసీకి అప్పగించడం ద్వారా దాదాపు కోటి రూపాయల నిర్వహణ భారం కూడా తగ్గుతుందని రెవెన్యూ అధికారులు భావిస్తున్నారు. అయితే ధరణి పోర్టల్‌కు చెందిన సాంకేతిక అంశాలను పూర్తి స్థాయిలో ఎన్ఐసీకి బదలాయించనున్నారు. నవంబరు 30వ తేదీ వరకు టెరాసిస్ సంస్థ సిబ్బంది ఎన్ఐసీకి సహకరిస్తారని

రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటర్ నవీన్ మిట్టల్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. మరోవైపు ధరణి పోర్టల్ స్థానంలో భూ మాత పేరుతో పోర్టల్ ఏర్పాటుకు సర్కార్ కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నడుం బిగించింది. ధరణి వైఫల్యాలను అధిగమించే లక్ష్యంతో క్షేత్రస్థాయి అధ్యయానికి శ్రీకారం చుట్టింది. త్వరలో దేశానికే రోల్ మోడల్‌గా ఉండేలా నూతన ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చే పనిలో పడింది. ధరణి పోర్టల్‌ను ప్రైవేటు సంస్థ నుంచి ప్రభుత్వ ఎన్ఐసీకి బదలాయింపు ప్రక్రియను సర్కార్ ఇటీవల పూర్తిచేసింది. ఇక పేరు మార్పు మారిస్తే పక్రియ పూర్తవుతుంది. ధరణి పోర్టలల్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తుల స్పెషల్ డ్రైవ్ ద్వారా దాదాపు పరిష్కరించారు. కొత్త చట్టంతో ముడిపడి ఉన్న అంశాలకు సంబంధించిన దరఖాస్తులే మిగిలి పోయినట్లు సంబంధిత వర్గాల సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ధరణి సమస్యలకు చరమగీతం పాడాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఈ క్రమంలోనే ధరణి పోర్టల్ సమస్యలపై ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ చేత క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయించారు. అందులో సేకరించిన విషయాలన్నింటినీ క్రోడీకరించి కొత్త ఆర్‌వోఆర్ చట్టాన్ని తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. క్షేత్రస్థాయిలో భూ సమస్యల అధ్యయానికి రాష్ట్రంలో రెండు మండలాలను ఎంపిక చేసింది. అందులో ఒకటి నల్లగొండ జిల్లాలోని తిరుమలగిరి మండలం. ఇక రెండోది రంగారెడ్డి జిల్లా యాచారం మండలం. నిర్ణీత కాలంలో భూ సమస్యలను పరిష్కరించి ఇక్కడ వచ్చిన ఫలితాల ద్వారా ఇదే నమూనాను రాష్ట్రమంతటా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

## సవాళ్ల సమయంలోనూ అభివృద్ధి బాట

న్యూఢిల్లీ,అక్టోబర్22: ప్రపంచం సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ కూడా నూతన వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవడంలో భారత్ మెరుగైన స్థానంలో ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వస్తు, సేవల విభాగంలో అనేక దేశాలకు భారత్ కీలక భాగస్వామిగా మారాలని భావిస్తోందన్నారు. కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న మంత్రి ఉపాధి కల్పన, ఆర్థిక వృద్ధి తదితర అంశాలపై మాట్లాడారు. దేశీయంగా సమర్థతను పెంచుకోవడంతో పాటు.. బయటి నుంచి వచ్చే సవాళ్లను తట్టుకొనేలా ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు సీతా రామన్ చెప్పారు. భారత్‌లోని పెట్టుబడి అవకాశాలను ఆమె ప్రస్తావించారు. ఉపాధి కల్పనే దేశం ముందున్న అతిపెద్ద సవాలన్నారు. 'చాలా మంది యువత డిగ్రీ పట్టాలతో బయటకు వస్తున్నారు. కానీ, తమకున్న అర్హతకు, సాధించిన ఉద్యోగానికి మధ్య వ్యత్యాసం ఉందని వారు భావిస్తున్నారు. ఈ లోటును భర్తీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. కృత్రిమ మేధ వంటి సాంకేతికతల్లో నైపుణ్యాన్ని అందించేందుకు యువతను సన్నద్ధం చేస్తోంది' అని ఆర్థిక మంత్రి అన్నారు. యూన్ఫి÷డ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ గురించి ఆర్థిక మంత్రి ప్రస్తావించారు. భారత్ ఎ÷-లాస్టిక్ కార్డుల నుంచి క్యూఆర్ కోడ్‌కు వేగంగా మారినట్లు ఆమె తెలిపారు. చిరు దుకాణాలు, కూరగాయల కోసం కూడా దీనిని వినియోగిస్తున్నామన్నారు. ఫలితంగా చెల్లింపులు మరింత పారదర్శకంగా మారాయని, నగదుపై ఆధారపడటం తగ్గిందన్నారు. థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నుంచి సౌరశక్తి వంటి పునరుత్పాదక ఇంధనం వైపు వేగంగా మారుతోందన్నారు.

## నేడు వయనాడ్‌లో ప్రియాంక నామినేషన్

తిరువనంతపురం,అక్టోబర్22: కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తొలిసారి ఎన్నికల బరిలోకి దిగుతున్న ప్రియాంక గాంధీ బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. 23వ తేదీ బుధవారంనాడు ఆమె నామినేషన్ వేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం ఇచ్చాయి. ప్రియాంక నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ మాజీ అధ్యక్షులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ హాజరవుతున్నారు. మధ్యాహ్నం 11 గంటలకు కల్పెట్ట న్యూ బస్టాండ్ నుంచి రాహుల్, ప్రియాంక కలిసి రోడ్‌షోలో పాల్గొంటారు. అక్కడి నుంచి నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం12 గంటలకు ప్రియాంక నామినేషన్ వేస్తారు. ఐదేళ్లుగా పార్టీ క్రియాశీలక రాజకీయాల్లో ఉంటున్న ప్రియాంకగాంధీ తొలిసారి ఎన్నికల పోటీలోకి దిగుతున్నారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో రెండు చోట్ల గెలిచిన రాహుల్ గాంధీ వయనాడ్ నియోజకవర్గాన్ని వదులుకోవడం అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. గత వారంలో రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాల్లోని అసెంబ్లీ స్థానాలు, లోక్‌సభ స్థానాలకు ఉపఎన్నికలను ఈసీ ప్రకటించింది. ఆ వెంటనే వయనాడ్ నుంచి ప్రియాంకగాంధీని తమ అభ్యర్థిగా కాంగ్రెస్ ప్రకటించింది. నవంబర్ 13న వయనాడ్ లోక్‌సభకు ఎన్నిక జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు వెలువడతాయి. కాగా, వయనాడ్‌లో ప్రియాంక గాంధీకి పోటీగా నవ్య హరిదాస్‌ను బీజేపీ పోటీలోకి దింపింది. బీజేపీలో డైనమిక్ నేతగా నవ్య హరిదాస్‌కు పేరుంది. వృత్తిరీత్యా మెకానికల్ ఇంజనీర్ అయిన ఆమె 2007 బీటెక్ పూర్తి చేశారు. కోజికోడ్ కార్పొరేషన్ కౌన్సిలర్‌గా, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడా నవ్యహరిదాస్ సేవలందించారు.ఇదిలావుంటే మంగళవారం ఢిల్లీలోని తన నివాసం నుంచి రాహుల్ సోదరిత ప్రియాంకతో కలసి వాయనాడ్ కు బయలుదేరారు. బుధవారం వాయనాడ్ లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంకాగాంధీ వాద్రా నామినేషన్ వేయనున్నారు. ఈ నేపథ్యంలో సోదరితో కలిసి రాహుల్‌గాంధీ వాయనాడ్‌కు బయలుదేరారు. రాత్రికి అక్కడే బస చేసి రేపు నామినేషన్ దాఖలు చేయనున్నారు. తాను రాజీనామా చేసినా తాను ఇక్కడి ప్రజలకు దూరం కాబోనని, ఇక్కడి నుంచి తన సోదరిని బరిలో దించుతామని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల కాంగ్రెస్ హైకమాండ్ ప్రియాంకాగాంధీని వాయనాడ్ లోక్‌సభ అభ్యర్థిగా ప్రకటించింది. ఇదిలావుంటే ప్రియాంక నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ సిఎం రేవంత రెడ్డి మంగళవారం సాయంత్రం కేరళకు బయలుదేరారు. బుధవారం నామినేషన్ కార్యక్రమంలో పాల్గొంటారు. తిరిగి ఆయన బుధవారం హైదరాబాద్ చేరుకుంటారు.

## బుల్‌డోజర్ కూల్చివేతలపై మరోమారు సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ,అక్టోబర్ 22: ఉత్తర్ ప్రదేశ్ బహ్రైచ్ జిల్లాలో ఇటీవల దుర్గా నిమజ్జనం సమయంలో అల్లర్లు చెలరేగాయి. ఈ అల్లర్లలో 22 ఏళ్ల యువకుడు రామ్ గోపాల్ మిశ్రాను వేరే వర్గం వ్యక్తులు కాల్చి చంపారు. ఈ ఘటనలో పోలీసులు మహ్మద్ ఫహీన్, మహ్మద్ సర్ఫరాజ్, అబ్దుల్ హమీద్, మహ్మద్ తలీమ్ అలియాస్ సబ్లూ మరియు మహ్మద్ అఫ్జల్‌ని అరెస్ట్ చేశారు. నేపాల్ పారిపోతున్న సమయంలో మహ్మద్ తలీమ్, మహ్మద్ సర్ఫరాజ్‌లను పోలీసులు ఎన్‌కౌంటర్ చేసి పట్టుకున్నారు. అయితే, ఈ కేసు తర్వాత ఉత్తర్ ప్రదేశ్ సర్కార్ నిందితుల ఇళ్లపై బుల్డోజర్ యాక్షన్‌కి దిగింది. నిందితుల కుటుంబాలకు ప్రభుత్వం ఇళ్లను కూల్చివేస్తున్నట్లుగా నోటీసులు ఇచ్చింది. అయితే, తాజాగా సుప్రీంకోర్టు కూల్చివేత నోటీసులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారించింది. ప్రభుత్వానికి పరోక్షంగా హెచ్చరికలు జారీ చేసింది. వారు మా ఆర్డర్‌ను ఉల్లంఘించే రిస్క్ తీసుకోవాలనుకుంటే, అది వారి ఇష్టం' అని జస్టిస్ గవాయ్ అన్నారు. అయితే, నిర్మాణాలు చట్టవిరుద్ధమైతే తాము జోక్యం చేసుకోబోమని 'బుల్డోజర్ జస్టిస్'కేసులో తమ ఉత్తర్వులు పేర్కొన్నట్లు కోర్టు తెలిపింది. బుధవారం జరిగే తదుపరి విచారణకు ముందు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఉత్తర్ ప్రదేశ్ సర్కార్‌ని కోరింది. పిటిషనర్ల తరుపున సీనియర్ న్యాయవాది సియు సింగ్ వాదించారు. అక్టోబర్ 13న హింసాకాండ జరిగిన తర్వాత స్థానిక అధికారులు కూల్చివేత నోటీసులు ఇచ్చి మూడు రోజుల్లో సమాధానం ఇవ్వాలని కోరారు. అంతకుముందు, అలహాబాద్ హైకోర్టు కూల్చివేత నోటీసులకు రిప్లై దాఖలు చేయడానికి గడువును 15 రోజులకు పొడిగించింది, ప్రతిస్పందనలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర అధికారులను ఆదేశించింది. రేపటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోబోమని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ కోర్టుకు హామీ ఇచ్చారు.

## మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మాల్‌కు నోటీసులు

### రూ.45.46 కోట్ల బకాయిలు చెల్లించాలని ఆదేశం





నిజామాబాద్,అక్టోబర్22: బీఆర్ఎస్‌కు చెందిన నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డిమాల్‌కి ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారులు మంగళవారం షాక్ ఇచ్చారు. జీవన్‌రెడ్డి మాల్‌కు మరోసారి కార్పొరేషన్ నోటీసులు ఇచ్చింది. ఆర్మూర్ ఆర్టీసీ డిపో స్థలంలో నిర్మించిన వ్యాపార సముదాయం.. బకాయిలు చెల్లించకపోవడంతో ఫైనాన్స్ కార్పొరేషన్ నోటీసులు ఇచ్చింది. రూ.45.46 కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలంటూ నోటీసులో పేర్కొంది. కాగా గతంలో జీవన్‌రెడ్డికి ఆర్టీసీ, విద్యుత్ అధికారులు షాక్ ఇచ్చారు. ఆర్మూర్‌లోని ఆర్టీసీ స్థలాన్ని అద్దెకు తీసుకుని ఆ స్థలంలో షాపింగ్ మాల్‌ని జీవన్‌రెడ్డి నిర్మించాడు. అయితే షాపింగ్ మాల్ అ÷-దదెని గత కొంత కాలంగా కట్టకుండా ఎగ్గొడుతున్నాడు. సుమారుగా రూ.7.50 కోట్ల అద్దె బకాయిలు చెల్లించకుండా ఆర్టీసీ అధికారులను బెదిరిస్తూ వస్తున్నాడు. అలాగే తన షాపింగ్ మాల్‌కి విద్యుత్ బిల్లులు కూడా చెల్లించడం లేదు. ఇన్నిరోజులుగా అధికార బలంతో జీవన్‌రెడ్డి అ÷-దదె బకాయిలు అడగడానికి వచ్చిన అధికారులపై చెలరేగిపోయాడు. ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, జీవన్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఓడిపోవడంతో ఆర్టీసీ , విద్యుత్ అధికారులు రంగంలోకి దిగి జీవన్‌రెడ్డికి నోటీసులు జారీ చేశారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగి షాపింగ్ మాల్‌కి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. షాపింగ్ మాల్‌కి బకాయి ఉన్న నగదును వెంటనే చెల్లించాలని లేకపోతే కఠిన చర్యలు ఉంటాయని ఆర్టీసీ, విద్యుత్ అధికారులు హెచ్చరించారు. అద్దె బకాయిలు చెల్లించని నేపథ్యంలో ఆర్మూర్‌లోని జీవన్‌రెడ్డి మాల్‌ను ఆర్టీసీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మాల్‌కు గతంలో అధికారులు నోటీసులు అతికించి.. తాళం వేశారు. ఒప్పందం ప్రకారం విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్ బాధ్యులు అ÷-దదె చెల్లించకపోవడంతో హైకోర్టు ఆదేశాల మేరకు జీవన్‌రెడ్డి మాల్‌ను స్వాధీనం చేసుకుంటున్నట్టు మైక్‌లో ప్రకటించారు. మాల్‌లో ఉన్న షాపుల యజమానులు సహకరించాలని కోరారు. 2013 జూన్1న బీఆర్ఎస్ ప్రభుత్వం.. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ బస్టాండ్ సమీపంలో 7,059 చదరపు గజాల భూమిని విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్‌కు బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ కింద 33 ఏళ్లకు లీజుకు ఇచ్చింది. అయితే, 2017లో ఆ స్థలాన్ని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సతీమణి రజితరెడ్డి టేకోవర్ చేసుకొని జీవన్‌రెడ్డి మాల్, మల్టీప్లెక్స్‌ను నిర్మించారు.

## జీవన్ రెడ్డి అనుచరుడి హత్య దారుణం

హైదరాబాద్,అక్టోబర్ : ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుచరుడి హత్య దారుణమని, అత్యంత విషాదకరమని హత్యపై పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. సొంత అనుచరుడు హత్యకు గురి కావడంతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మనస్థాపానికి గురి అయ్యారు.. జీవన్ రెడ్డి బాధలో ఉండి అలా మాట్లాడారని తెలిపారు. తాను జీవన్ రెడ్డితో ఫోన్లో మాట్లాడనని.. పోలీసులతో మాట్లాడినట్లు చెప్పారు. హత్య చేసిన నిందితుడు పోలీసులకు లొంగిపోయాడు.. హత్యపై విచారణ చేసి నిందితున్ని కఠినంగా శిక్షించాలని పోలీసులకు చెప్పానన్నారు. సీనియర్ మంత్రిగా శ్రీధర్ బాబు జీవన్ రెడ్డి విషయాన్ని చూసుకుంటారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మరోవైపు.. కాంగ్రెస్ కార్యకర్త మార గంగారెడ్డి మృతదేహానికి పోస్ట్‌మార్టం పూర్తయింది. అంత్యక్రియల కోసం గంగారెడ్డి మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. ఈ క్రమంలో.. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జాబితాపూర్‌కు వచ్చారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం గంగారెడ్డి దారుణ హత్యకు గురయ్యాడు. సంతోశ్ అనే వ్యక్తి గంగారెడ్డిని కారుతో ఢీకొట్టాడు.. ఆ తర్వాత కత్తితో పొడిచాడు. దీంతో తీవ్రంగా గాయపడ్డ గంగారెడ్డిని స్థానికులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడు. ఈ క్రమంలో.. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనుచరుడు హత్యకు గురి కావడంతో జీవన్ రెడ్డి తీవ్ర మనస్తాపానికి లోనయ్యారని, ఆయన బాధలో ఉండి అలా తన ఆవేదన వ్యక్తం చేశారన్నారు.

## పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ సెంట్రల్ హాల్

**హైదరాబాద్,అక్టోబర్22(అక్షరం న్యూస్):**
పార్లమెంట్ సెంట్రల్ హాల్ తరహాలో అసెంబ్లీ, కౌన్సిల్ ఒకే దగ్గర ఏర్పాటు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. తెలంగాణ అసెంబ్లీని అఘాఖాన్ ట్రస్ట్ రూ. 49 కోట్ల అంచనాతో రెనోవేట్ చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 3 నెలల్లో అసెంబ్లీలో చేపట్టిన పనులు పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని అన్నారు. నిజాం తరహాలో అసెంబ్లీని ఎలా కట్టారో అలా మార్పులు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పనులను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... ఇప్పుడు అసెంబ్లీ నుంచి కౌన్సిల్‌కు వెళ్లాలంటే వాహనంలో సీఎం, మంత్రులు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఒకే దగ్గర ఉంటే టైం సేవ్ అవుతుందని చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ చార్జీల అంశంపై ఈఆర్సీ దగ్గరకు వెళ్లటం పెద్ద జోక్ ..... ఆయన ఓ జోకర్ అని విమర్శించారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాలేదని, అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించిన కూడా బీఆర్ఎస్ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదని మండిపడ్డారు. 200 యూనిట్ల ఫ్రీ కరెంటు పేదవారికి తమ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. భాధ్యత గల ప్రతిపక్షంగా మూసీ పునరుజ్జీవనానికి బీఆర్ఎస్ సహకరించాలని మంత్రి కోరారు. హైదరాబాద్ అభివృద్ధిలో మూసీని భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. నిర్వాసితుల కష్టాలు తమకు తెలుసునని అన్నారు.. నిర్వాసితులకు ఏ కష్టం రానివ్వమని చెప్పారు. పునరావాసం, విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.. కేటీఆర్ గతంలో విదేశీ పర్యటనలు ఎందుకు చేశారని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో త్వరలోనే వారి బండారం బయటపడుతుందని అన్నారు. అప్పుడు వారి రాజకీయ జీవితం క్లోజ్ అననారు.


## రష్యాలో బ్రిక్స్ దేశాల సదస్సు

న్యూఢిల్లీ,అక్టోబర్22: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల రష్యా పర్యటనకు బయల్దేరారు. రష్యాలోని కజాన్‌లో 16వ బ్రిక్స్ సమ్మిట్‌లో మోదీ పాల్గొంటారు. ఈ పర్యటనలో ప్రధాని బ్రిక్స్ సభ్య దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. బ్రిక్స్ ప్రారంభించిన కార్యక్రమాల పురోగతిని అంచనా వేయడంతోపాటు.. ప్రపంచాభివృద్ధి, భద్రతపై చర్చిస్తారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇందులో పాల్గొంటారు. బ్రిక్స్‌కు భారత్ అధిక ప్రాధాన్యం ఇస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఈ బ్రిక్స్ సదస్సులో పలువురు నేతలను కలుసుకుంటానని చెప్పారాయన. పలు అంశాలపై విస్తృతంగా చర్చ జరుగుతుందని మోదీ ట్వీట్‌లో తెలిపారు. ఈ పర్యటనలో ప్రధాని మోదీ బ్రిక్స్ సభ్య దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. అంతేకాకుండా విడివిడిగా కూడా పలువురు నేతలను కలవనున్నట్లు తెలుస్తోంది.. ఈ సమ్మిట్ లో యుద్ధం సహా పలు కీలక అంశాలపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. బ్రిక్స్ ప్రారంభించిన కార్యక్రమాల పురోగతిని అంచనా వేయడంతోపాటు.. ప్రపంచాభివృద్ధి, ఆర్థిక వృద్ధి, భద్రతపై చర్చించనున్నారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ ప్రసంగంపై ఉత్కంఠ నెలకొంది. ప్రధాని మోదీ నాలుగు నెలల్లో రష్యా పర్యటనకు వెళ్లడం ఇది రెండోసారి. ఈ ఏడాది జులైలో మోదీ రష్యాలో పర్యటించారు. యుక్రెయిన్‌పై రష్యా దాడి తరువాత మాస్కోలో ప్రధాని తొలిసారి పర్యటించారు. రష్యాలోని భారత సంతతి ప్రజలతో ముఖాముఖిలో పాల్గొన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు కజాన్ వేదికగా జరిగే 16వ బ్రిక్స్ సమ్మిట్‌లో మోదీ పాల్గొంటున్నారు.

2006లో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలు బ్రిక్ గ్రూపును ప్రారంభించాయి. 2010లో దక్షిణాఫ్రికా చేరిన తరువాత అది బ్రిక్స్‌గా మారింది. ఈ ఏడాది జనవరిలో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు కూడా చేరాయి. దీంతో బ్రిక్స్ గ్రూపులో ఉన్న దేశాల సంఖ్య పదికి చేరింది.

## సీయోల్‌లో కొనసాగుతున్న మంత్రుల పర్యటన

హైదరాబాద్,అక్టోబర్22
:సియోల్: దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో తెలంగాణ మంత్రుల పర్యటన కొనసాగుతోంది. దక్షిణ కొరియాలోని ముఖ్యమైన హన్ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌ను మంత్రులు, అధికారుల బృందం పరిశీలించింది. సియోల్ నగరంలో నీటి సరఫరా, పర్యావరణం, ఆర్థిక వ్యవస్థకు ఈ నది కీలకంగా మారింది. కాలుష్యానికి గురైన హన్ నదిని శుభ్రపరిచి దక్షిణ కొరియా ప్రభుత్వం పునరుద్ధరించింది. మొత్తం 494 కి.మీ. విస్తీర్ణంలో ఉన్న ఈ నది.. సియోల్ నగరంలో 40 కి.మీ. మేర ప్రవహిస్తోంది. ప్రక్షాళన తర్వాత శుభ్రంగా మారి, ఇప్పుడు సియోల్ నగరానికి ఒక ముఖ్యమైన పర్యాటక ప్రదేశం, జలవనరుగా మారింది. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, పురపాలకశాఖ, జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ఈ నదిని పరిశీలించారు.



## కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీ నూతన వీసీకి శుభాకాంక్షలు తెలిపిన నాన్ టీచింగ్ అసోసియేషన్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 22/ అక్షరం న్యూస్ :**
రాజేంద్రనగర్ కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీకి నూతనంగా నియమితులైన వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ రాజ రెడ్డిని నాన్ టీచింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోతురాజు యాదయ్య ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ చెంచు రామయ్య, పి కుమార్, రజినీకాంత్, శ్రావణ్, జి కే ముఖేష్, యుగంధర్, వెంకటేష్, బెంజమెన్, శ్రీకాంత్, రాజేశ్వరి, దుర్గా, అపర్ణ, ప్రెసిడెంట్ అమీర్, రామారావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం లో కుళ్ళిన గుడ్లు..

### చర్యలు తీసుకోవాలని యువకుల డిమాండ్



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -22(అక్షరం న్యూస్ )**
అంగన్వాడి కేంద్రాలకు కుళ్లిన నాసిరకం గుడ్లను సరఫరా చేయడం పై పలువిమర్శలు వస్తున్నాయి. గుడ్డు నుంచి పోషకాలు బాగా అందాలంటే దాని బరువు 44 గ్రాములు నుంచి 50 గ్రాముల బరువు ఉండాలని సూచిస్తుంది. ఒక ట్రేలో ఉన్న గుడ్లు బరువు దాదాపు కిలోన్నర ఉండాలి, కానీ కాంట్రాక్టర్ 30 గ్రాముల కన్నా తక్కువ బరువు ఉన్న కుళ్ళిన గుడ్లను కేంద్రాలకు సరఫరా చేస్తున్నారు. అక్రమాలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని నెలల నుంచి గుడ్డు పై ప్రభుత్వ లోగో ముద్రతో సరఫరా చేసేలా ఏర్పాటు చేసిన కాంట్రాక్టర్లు మాత్రం తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తూనే ఉన్నారు.. వివరాల్లోకి వెళితే...ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామం లోని ఐదో వ సెంటర్ లోని
అంగన్వాడి కేంద్రములో దారుణం చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు సప్లై చేసిన గుడ్లు ఇంటికి తీసుక వెళ్లిన క్రమంలో కుళ్ళిపోయాని అనుమానంతో గుడ్లను పగలగొట్టి చూడగా కుళ్ళి పోయి వాటిలో పురగులు ఉండడంతో అవుక్కయ్యారు. గ్రామ యువకుల తో కలసి అంగన్వాడీ సెంటర్ కు వెళ్లి టీచర్ చూపించారు.. దీనిపై వివరణ అడగగా ఈ నెల 19వ తేదీ కి గుడ్లు సెంటర్ కు వచ్చాయి అని ఆ రోజు నుండే పంపిణి చేస్తున్నామని తెలిపారు ఇదే విషయం పై అంగన్వాడీ సూపర్ వైజర్ అంజలి ని వివరణ కోరగా బాలింత కు ఇచ్చిన ఐదు కోడి గుడ్లు కుళ్ళిపోయాని వీటి పై పై అధికారి దృష్టికి తీసుకు వెళ్ళదామని గుడ్లు సప్లై చేసే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వీధి వ్యాపార సముదాయాలను తనిఖీ చేసిన బీజేఎంసీ కమిషనర్ శరత్ చంద్ర



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 22/ అక్షరం న్యూస్ :**
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో వీధి వ్యాపారులకు కేటాయించిన స్థలంలో నిబంధనల మేరకు వ్యాపారులు వ్యాపారాలు నిర్వహించుకోవాలని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర సూచించారు. మంగళవారం కార్పోరేషన్ పరిధిలోని ఖాళీమందిర్ దగ్గరలో ఉన్న వీధి వ్యాపారస్తుల మార్కెట్ ను తనిఖీ చేశారు. వ్యాపారులు తమకు కేటాయించిన స్థలంలోనే వ్యాపారం చేస్తున్నారా అంటూ వాకబు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. వ్యాపారస్తులకు కేటాయించిన విక్రయకేంద్రాలలోనే వ్యాపారం నిర్వహించాలని, ఇతరులకు ఇవ్వకూడదన్నారు. ఇతరులకు అద్దెకు ఇచ్చినట్లు తెలిస్తే వ్యాపారులకు కేటాయించిన సముదాయం రద్దు చేస్తామని వెల్లడించారు. ఈ సముదాయాలలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా విధిగా పాట్రోలింగ్ జరగాలని రాజేంద్రనగర్ పోలీసు ఇన్స్పెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్, టీఎంసి శానిటరీ జవాన్లు పాల్గొన్నారు.

## మంచిరేవుల యంగ్ ఇండియా పోలీసు స్కూల్ శంకుస్థాపనకు కౌన్సిలర్లను పిలువకపోవడం బాధకరం

### - 17 వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 22/ అక్షరం న్యూస్ :**
నార్సింగి మున్సిపాలిటీ మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేసిన సందర్భంగా కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వకపోవడం బాధకరమని మున్సిపాలిటీ 17 వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల చేత తాము ఎన్నుకోబడ్డామని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి వచ్చినప్పుడు తాము కార్యక్రమానికి అర్హులము కాదా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గత 25 సంవత్సరాలుగా 24 గంటలు ప్రజలకు సేవ చేసుకుంటూ ప్రజల మధ్య ఉంటూ పార్టీకి పనిచేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ పార్టీకి అనేక సేవలందిస్తున్నామని వివరించారు. ఎక్కడో మారుమూల గ్రామానికి సీఎం వచ్చినప్పుడు ఫోన్ చేసి జనసమీకరణ చేయాలని చెప్పినప్పుడు గుర్తుకు వచ్చే తమను ఇప్పుడు మరిచిపోవడం ఏంటని ప్రశ్నించారు. వందల మంది పబ్లిక్ ను సమీకరించి ప్రతి కార్యక్రమాన్ని జనాలతో విజయవంతం చేశామని వివరించారు. మన నార్సింగి మున్సిపాలిటీ మంచిరేవుల గ్రామానికి సీఎం వస్తే కనీసం కౌన్సిలర్లకి ఫోన్ కూడా చేయలేదని అన్నారు. దీనికి బాధ్యత ఎవరు తీసుకుంటారని, ప్రతి ప్రోగ్రాంకు నార్సింగ్ మున్సిపాలిటీ చైర్మన్, పార్టీ ప్రెసిడెంట్ ఫోన్ చేసి చెప్తారని వివరించారు. సోమవారం జరిగిన కార్యక్రమానికి తమకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించారు. దీనికి బాధ్యత చైర్మన్, పార్టీ ప్రెసిడెంట్ తీసుకోవాలన్నారు. తాము 24 గంటలు ప్రజల్లోనే ఉంటామని, ప్రజలకు సేవ చేస్తామని తెలిపారు. ప్రోగ్రామ్ కు సమాచారం ఇచ్చినా, ఇవ్వకపోయినా, పదవులు ఉన్నా, లేకున్నా, ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు సేవ చేసుకుంటామని వివరించారు.

# రోడ్డు ప్రమాధాలకి కారణం అవుతున్న ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

**-చోద్యం చూస్తున్న మున్సిపాలిటీ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, ఇతర శాఖలు**
**-రోడ్డుకి అడ్డంగా వున్న ఫ్లెక్సీ ల వలన ప్రమాదంలకి గురి అవుతున్న ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు**



**చొప్పదండి /కరీంనగర్, అక్టోబర్ 22 (అక్షరం న్యూస్ )**
చొప్పదండి పట్టణం తో పాటు చొప్పదండి మండలం లో ప్రధాన రహదారులపై ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలు ప్రమాదాలకి కారణం అవుతున్నాయి. ప్రదానముగా రోడుపై, రోడ్డు ప్రక్కన ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీల వలన ప్రయాణికులు , ప్రజలు ప్రమాదాలకి గురి అవతున్నారు. ముఖ్యం గా రోడ్డు మీదనే, రోడ్డుని ఆనుకుని ఏర్పాటు చస్తున్న ఫ్లెక్సీలు రోడ్డుపై వెళ్ళే ద్విచక్ర వాహణదారులు రోడ్డు వరకు వున్న ఫ్లెక్సీలకి తాకటం లేదా డీకొనటం వలన ప్రమాదాలకి గురి అవుతున్నారు. అలాగే రోడ్డుపై ఏర్పాటు చేసిన ఫ్లెక్షీల వలన రోడ్డుపై ప్రయానించే వాహణదారులకి, పెద్ద వాహణాలకి ఫ్లెక్సీ అవతలి నుంచి వచ్చే వారు కనబడకపోవటం వలన అవతలి వాళ్ళకి కూడా రోడ్డుపై వెళ్ళే వాహనాలు కనబడకపోవటం వలన ఇరువురు ఒకరి కోకరు డీకొని ప్రమాదాలకు రోడ్డుపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు కారణం అవుతున్నాయి. ప్రదాన రహదారి నుంచి వీదుల్లోకి , కాలనీల్లోకి వెళ్ళే మూలాల మీద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయటం వలన కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎలాగంటే ఈ మూలల మీద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల వలన లోపల నుంచి వచ్చే వాహనాలు ప్రదాన రహదారి నుంచే వెళ్ళే వహానాదారులకి కనబడకపోవటం వలన అలాగే వీదుల నుంచి ,సంధుల నుంచి వచ్చే వాహనాలకి కూడా ప్రదాన రహదారి నుంచి వెళ్ళే వాహనాలు కనబడక పోవటం వలన కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి .
ఈమధ్య ప్రతీ దానికి రోడ్డుపై ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయటం సాదారణం అయిపోయింది. పుట్టిన రోజులకి, శ్రద్ధాంజలి తెలిపేందుకు, అలాగే నాయకుల జన్మదినోత్సవాలకి, ముఖ్య నాయకుల పర్యటన లకు,నాయకులు ఏదయినా ప్రారంభోత్సవాలకి వస్తున్నారు అంటే కూడా ఫ్లెక్సీ లు ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యం గా కొత్తగా వివిధ పార్టీ ల్లో చేరిన నాయకులు, రాజకీయాల్లోకి కొత్తగా వచ్చిన యువకులు ఈయొక్క ఫ్లెక్సీ లపై ఎక్కువగా మక్కువ చూపుతున్నారు.



అలాగే ప్రజలతో ఎక్కువగా సత్సంబంధాలు లేని వారు కూడా రాజకీయాల్లో రాణించాలన్నా, ప్రజలకి పరిచయము కావాలాన్నా, ప్రజలందరికీ తెలియాలన్నా కూడా ఫ్లెక్సీ లు ఒక్కటే మార్గం అని అనుకుని రోడ్లపై వివిధ రకాల పండుగలకి, జాతరాలకి, ఉత్సవాలకి, నాయకుల జన్మదినములకి ఫ్లెక్సీ లని ఏర్పాటు చేస్తున్నారు.
అదే విదంగా రోడ్డుపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లు రోజుల తరబడి రోడ్డు పైననే అలానే ఉంచుతున్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం చొప్పదండి గ్రామ పంచాయతీ గా వున్నప్పుడు రోడ్డుపై ఫ్లెక్సీ ని ఏర్పాటు చేయాలంటే గ్రామ పంచాయతీ అనుమతి తప్పని సరై ఉండేది. అలాగే ఫ్లెక్సీ రోడ్డు పక్కకు ఎన్ని రోజులు ఉంచవలెనో కూడా ఫ్లెక్సీ మీదనే ఈరోజు నుంచి ఈరోజు వరకు అని ఫ్లెక్సీ పై స్టిక్కర్ అంటించేవారు. కాని ప్రస్తుతం అటువంటి వ్యవస్థలు ఏమీ లేవు.

చొప్పదండి పట్టణం తో పాటు మండలం లోని పలు గ్రామాల్లో కూడా ప్రధాన రహదారుల ప్రక్కన అలాగే ప్రధాన రహదారి లపై ఇష్టరీతిన ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయటం వలన రోడ్డుపై వెళ్తున్న వాహనదారులకు ముందు నుంచి వచ్చే వాహనాలు,అలాగే ఫ్లెక్సీ అవతలి భాగం నుంచి వచ్చే వాహనాలు కనబడక ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే ప్రధాన మూలల మీద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ల వలన కూడా మూల వెనుక నుంచి వీదుల గుండా వచ్చే వాహనాలు సమాంతరంగా వున్న రోడ్డుపై వెళ్తున్న వాహనాలకి కనిపించక పోవటం వలన కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈయొక్క ప్రమాధాలలో పలువురు గాయపడటం కూడా జరిగింది.
ప్రధాన రోడ్డుపై మూల మలుపుల మీద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ల వలన కూడా మూల మలుపుల తర్వాత వచ్చే వాహనాలు కనపడక పోవటం వలన కూడా ప్రమాదం లు జరుగుతున్నాయి.
ఇకనైనా మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ, రోడ్లు భవనాల శాఖ అధికారులు, పోలీస్ డిపార్ట్మెంట్ వారు రోడ్డు పై ఏర్పాటు చేసే ఫ్లెక్సీ ల మీద, మూల మలుపుల దగ్గర ఏర్పాటు చేసే ఫ్లెక్సీ ల విషయం లో, కాలానీల్లోకి, వీదుల్లోకి వెళ్లే మూల ల వద్ద ఏర్పాటు చేసే ఫ్లెక్సీ విషయం లో కఠిన నిబంధనలు విధించాలని ప్రజలు, ప్రయానికులు, వాహన దారులు కోరుతున్నారు.
మరి ఎటువంటి నిబంధనలు విధిస్తారో చూడాలి మరి.
ఏది ఏమైనా ప్రధాన రహదారులపై, ప్రధాన రహదారుల ప్రక్కన ఏర్పాటు చేసే ఫ్లెక్సీ ల విషయం లో కఠిన నిబంధనలు విధించాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 22/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి మండలంలోని ల క్ష్మాపూర్ అడవి లింగాల్ కొక్కొండ బిక్క నూర్ వెల్లుట్ల కల్యాణి మాచాపూర్ తిమ్మా రెడ్డి గ్రామాల్లో మంగళవారం లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి షాదిముబారక్ చెక్కులు కాం గ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పం పిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీమున్సి పల్ చైర్మన్ కుడుమల సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 పథకాలను అందరికీ అందే విధంగా గడప గడపకు చేరేలా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషి చేస్తున్నారనితెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఉషా గౌ డ్ సామెల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కు రుమ సాయిబాబా,మాజీసొసైటీ చైర్మన్ సా యిలు మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూమయ్య, గంట సాయిలు సంజీవ్ రెడ్డి పోలీస్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


## కుమ్మరి సామాజిక వర్గానికి అండగా ఉంటాం

### - మణికొండ మున్సిపల్ చైర్మెన్ నరేందర్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 22/ అక్షరం న్యూస్ :**
మణికొండ మున్సిపాలిటీలో శాలివాహన కుమ్మర సామాజిక వర్గానికి అండగా ఉంటామని మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ అన్నారు. మంగళవారం నూతనంగా ఏర్పాటైన శాలివాహన కుమ్మర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుమ్మర సంఘం వారికి ఎల్లప్పుడూ తోడ్పాటుగా నిలుస్తానని, అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, ఇతర నాయకులు ముత్యాలు, కిరణ్ కుమార్, కుమ్మర సంఘం కార్యవర్గ సభ్యులు నర్సింగ్ రావు, శ్రీశైలం, మల్లేష్, మోహనకృష్ణ, విజయ్, బాలయ్య, భిక్షపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన పీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 22/ అక్షరం న్యూస్ : యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ మంచిరేవులలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని పీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి అన్నారు. భూమి పూజ చేయడానికి వచ్చిన సీఎంను పీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

## తెలంగాణా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి ని కలిసిన మీసేవ ఫెడరేషన్ ప్రతినిధులు

**-ఐటీ శాఖ మంత్రి దుద్ధిల్ల శ్రీధర్ బాబు ని కలిసిన**
**-మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భైర శంకర్, ప్రతినిధులు**



**హైదరాబాద్/ ప్రతినిధి అక్టోబర్ 22 (అక్షరం న్యూస్ )**
తెలంగాణా రాష్ట్ర ఐటీ మంత్రి దుద్ధిల్ల శ్రీధర్ బాబుని మంగళవారం రోజున మీసేవ ఫెడరేషన్ ప్రతినిధులు కలిశారు. మంత్రి ని కలిసిన వారిలో మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భైర శంకర్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ మోహిద్, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల బాలరాజ్, ముఖేష్ కుమార్ లు వున్నారు. ఈ సందర్బంగా మీసేవ ఫెడరేషన్ ప్రతినిధులు మంత్రిని కలిసి మీసేవ కి సంబందించిన వివిధ రకాల విషయం లని విన్నవించారు. ఇందులో మీసేవ సర్వీస్ ల కమీషన్ ని పెంచటం, మీసేవ ఇంకా చాలా రకాల కొత్త సర్వీస్ లని ప్రవేశ పెట్టటం, ఇంకా ఎన్నో రకాల విషయం లని మంత్రికి వివరించారు. వీటన్నింటికి మంత్రి సానుకూలంగా స్పందించారని మీసేవ ఫెడరేషన్ ప్రతినిధులు తెలిపారు. అదేవిదంగా త్వరలో మీసేవ ఫెడరేషన్ తరపున జరిపే సమావేశం కి ఐటీ శాఖ మంత్రిని ఆహ్వానించగా మంత్రి సానుకూలంగా స్పందించారు.

## మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం



### - మణికొండ మున్సిపల్ చైర్మెన్ కస్తూరి నరేందర్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 22/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించడమే ధ్యేయంగా పని చేస్తున్నామని మున్సిపల్ చైర్మెన్ కస్తూరి నరేందర్ వెల్లడించారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 5 వ వార్డులోనీ ఫ్రెండ్స్ కాలనీలో రూ.50 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం పనులను మున్సిపల్ చైర్మెన్ స్థానిక కౌన్సిలర్ బీ.మీనా ముత్యాలుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో ప్రజలకు మౌలిక సదుపాయాలను చేరువ చేసేందుకు చొరవ చూపుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కిరణ్ కుమార్, ఫ్రెండ్స్ కాలనీ అధ్యక్షుడు అబిద్, ఇతర కాలనీవాసులు పాల్గొన్నారు.

## బీజేపీతోనే అభివృద్ధి

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 22/ అక్షరం న్యూస్ : భారతీయ జనతా పార్టీతోనే రాష్ట్రంలో, కేంద్రంలో అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర ఓబీసీ మోర్చ నాయకులు అడికే రాజు అన్నారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ కాటేదాన్ చౌరస్తాలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఓబీసీ మోర్చ నాయకులు అడికే రాజు మాట్లాడుతూ.. ప్రజలు భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందనను అందిస్తున్నారని అన్నారు. బీజేపీ పార్టీలో కష్టపడి పని చేసే వారికి సముచిత స్థానాన్ని పార్టీ కల్పిస్తుందని గుర్తు చేశారు. పార్టీలో చేరిన వారు పార్టీ బలోపేతానికి శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ మోర్చా నాయకులు నరసింహ, అడిగే శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# మీకు.. మీ పార్టీకో దండం

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి
## ఇక పార్టీలో ఉండలేను
## అధికారంలోకి వచ్చామని సంతోషించాల
## దాడులు జరుగుతున్నాయని బాధపడాలా





జగిత్యాల : మీకో దండం..మీ పార్టీ కో దండం.. ఇక కాంగ్రెస్ పార్టీలో ఉండలేనంటూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీవన్ రెడ్డికి కుడి భుజంలా భావించే మారు గంగారెడ్డి హత్యకు గురికావడంతో జీవన్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆందోళన చెందారు. హత్యను నిరసిస్తూ రాస్తారోకో నిర్వహించారు. అక్కడికి వచ్చిన ప్రభుత్వ విప్, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని సంతోషించాలా%ొ% మాపై దాడులు జరిగి, హత్యలు జరగడంతో బాధపడాలో అర్థం కావడం లేదన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీలో ఉండలేనని ఆవేదన వ్యక్తం చేశారు. గంగారెడ్డి హత్య జరగడం అంటే తనపై దాడి జరిగినట్లేనని వాపోయారు. పోలీసుల వైఫల్యం వల్లే ఈ హత్య జరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రాణం పెట్టి పనిచేసే కార్యకర్తలకు కూడా రక్షణ లేకపోతే పార్టీని ఎలా కాపాడతామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జీవన్ రెడ్డితో ఫోన్ లో మాట్లాడగా.. నాలుగు దశాబ్దాలుగా పార్టీకోసం పనిచేస్తే మంచి బహుమతి ఇచ్చారని, కాంగ్రెస్ పార్టీలో కొనసాగే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.

## ఆర్టీసీకి కాసుల పంట




హైదరాబాద్, అక్టోబర్ 22: దసరా, బతుకమ్మ పండగలు సందర్భంగా సంస్థకు భారీగా ఆదాయం వచ్చిందని తెలంగాణ ఆర్టీసీ ఉన్నతాధికారులు మంగళవారం హైదరాబాద్‌లో వెల్లడించారు. సంస్థకు రూ.307.16 కోట్ల మేర ఆదాయం వచ్చిందని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు 707.73 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారన్నారు. దాంతో పండగల వేళ.. సాధారణంగా నడిచే బస్సు సర్వీసులే కాకుండా.. అదనపు సర్వీసులను సైతం తెలంగాణ ఆర్టీసీ నడిపిందని చెప్పారు. దాదాపు 10,513 బస్సులను అదనంగా నడిపామని ఉన్నతాధికారులు వివరించారు.బతుకమ్మ, దసరా పండగలను పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాలతోపాటు వివిధ ప్రాంతాలకు తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడిపింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, ఎల్బీ నగర్, ఉప్పల్, ఆరాంఘర్, కేపీహెచ్‌బీ, సంతోష్ నగర్ నుంచి పలు ప్రాంతాలకు బస్సులను నడిపింది.

## మూసీ ప్రక్షాళనతో హైదరాబాద్ మరో సియోల్ అవుతుంది : ఎంపీ చామల కిరణ్



భువనగిరి, అక్టోబర్ 22 : పర్యావరణంపై దుష్ప్రభావం పడకుండా వ్యర్థాలను పునర్వినియోగంలోకి తెచ్చే అద్భుత సాంకేతిక పరిజ్ఞానం సియోల్ లో వినియోగంలో ఉందని ఈ టెక్నాలజీతో మూసి నదికి పునర్జీవం పోస్తే హైదరాబాద్ కూడా సియోల్ నగరంగా మారనుందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.
దక్షిణకొరియా రాజధాని సియోల్ లో నాలుగు రోజుల పర్యటన నేపథ్యంలో నేడు రెండో రోజులో భాగంగా మాట్లాడారు. సీయోల్ నగరం నడిబొడ్డు నుండి ప్రవహించే చెంగిచియాన్ నది.. హైదరాబాద్ మధ్యలో ప్రవహించే మూసి లాగా మురికిమయంగా ఉండేదని చెప్పారు. అయితే ఈ నదిని సియోల్ నగర పాలక సంస్థ ప్రక్షాళనతో అత్యంత సుందర నగరంగా మారిందని చెప్పారు. కాగా, నదులు వాటి ప్రక్షాళన, అనంతరం చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి చేసే వనరుల పునర్వినియోగంపై రివర్స్ ఫ్రంట్ అధికారులతో చర్చించారు.
మూసినది ప్రక్షాళనతో హైదరాబాద్ నగరం కూడా మరో సియోల్ గా మారనుందని అన్నారు. చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి చేసే పునర్వినియోగం ప్లాంట్లను తెలంగాణా ప్రభుత్వం నెలకొల్పుతుందని వివరించారు. మూసీ నది ప్రక్షాళన తెలంగాణ ప్రజల భవిష్యత్తు కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకుని సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు.

## పనిభారం తగ్గించాలంటూ పోలీసు కుటుంబాల ధర్నా

వరంగల్, అక్టోబర్ 22 : వరంగల్ జిల్లా మామునూరు 4వ బెటాలియన్ కానిస్టేబుల్ కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశాయి. కానిస్టేబుళ్లను వెట్టిసాకిరి చేపిస్తూ.. కనీసం సెలవులు ఇవ్వకుండా.. కుటుంబానికి దూరం చేస్తున్నారని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. సమస్యలను పరిష్కరించాలని కానిస్టేబుళ్ల భార్యలు రోడ్డు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు.నిరసనను ఆపేందుకు ఆర్ టీ ఓ ఆఫీస్ నుండి మామునూరు బెటాలియన్ వరకు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. రిజర్వ్ పోలీసుల బాధలను అర్థం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.. కొత్త డీజీ రావడంతోనే ఇలాంటి నిర్ణయం తీసుకోవడంపై కుటుంబ సభ్యులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



## మద్యం ఆదాయ మత్తులో ప్రభుత్వాలు !



ఉమ్మడి ఎపిలోని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా మద్యాన్ని ఆదాయంగా చూస్తున్నా యే తప్ప..మరోటి కాదు. మద్య నిషేధంతో ప్రజలకు మేలు చేసే ఆలోచనలు తేకుండా పోతున్నాయి. తమ ఎన్నికల హామీల అమలు, రాష్ట్రాన్ని నడిపేందుకు మద్యం ప్రధాన ఆదాయవనరుగా మారింది. ఈక్రమంలో మద్య నిషేధం కావచ్చు..పరిమిత మద్యం విధానం కావచ్చు..అమలు కావడం లేదు. మద్యంతో సంసారాలు గుల్ల అవుతున్నాయి. ప్రజలు తాగుడుకు బానిసలు అవుతున్నారు. ఇవేవీ ప్రభుత్వం ఆలోచించ డం లేదు. ముఖ్యంగా యువత గుట్కా, మద్యం, మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటికి బానిసలు అవుతున్నారు. దీనినుంచి బయటపడే ఆలోచన చేయడం లేదు. నిజానికి మద్యాన్ని నియంత్రించాలి.అందరికీ అందుబాటు లో ఉంచకుండా చూడాలి. తాగుడు వల్ల కుటుంబాలు సర్వ నాశనం అవుతాయని, నేరాలు పెరుగు తాయని, ముఖ్యంగా మహిళలపై హింస పెచ్చరిల్లుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. నేపథ్యంలోనే మద్యనిషేధం, మద్యంపై నియంత్రణ వంటి డిమాండ్లు ముందుకొచ్చాయి. మనకున్న సామాజిక, ఆర్థిక పరిస్థితులరీత్యా ఇలాంటి సమాజ, కుటుంబ శ్రేయస్సుకు దోహదపడే మద్యం విధానాన్ని అనుసరించాలి. ఆదాయాన్ని పెంచుకోవటానికో, మద్యం ప్రియులను సంతృప్తిపరచటానికో, అనుయా యుల ఆదాయ వృద్ధికో మద్యం పాలసీ ఉండరాదు. కుటుంబ పోషణకే చాలీచాలని ఆదాయాలతో సతమతమవుతున్న కోట్లాదిమంది పేదలూ, సామాన్యులూ ఉన్న సమాజం మనది. అలాంటి కుటుంబాలు మరింతగా దిగజారిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! మద్యపానాన్ని నిరుత్సాహపరిచే దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు సాగాలి. కానీ అలా జరగడం లేదు. గంజాయి, మత్తు పదార్థాలను అరికట్టే క్రమంలో మద్యం నియంత్రణపైనా ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. దీనిని ఆదాయంగా చూడకుండా ప్రజల జీవితాలను గుల్ల చేసేదిగా చూడాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్లు పాలించిన జగన్ మద్యాన్ని సొంత ఆదాయవనరుగా చేసుకుని చీప్ లిక్కర్ అమ్మకాలతో వేలకోట్లు దండుకున్నారని విపక్ష టిడిపి, బిజెపిలు ఆరోపించాయి. మద్యం కొత్త బ్రాండ్లు వచ్చాయి. ఆదాయం దండిగా పెరిగింది. కానీ అభివృద్ధి మాత్రం జరగలేదు. ఇలా చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో కూడా మద్యనిషేధమో లేదా పాక్షిక నిషేధమో ఎజెండాగ లేకుండా పోయింది. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన నూతన మద్య విధానం తాగుడును మరింత ప్రోత్సహించేదిగా ఉండడం ఆందోళన కరం. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన మద్యాన్ని, నాణ్యమైన విధానాన్ని తీసుకొస్తామని ఈ సందర్భంగా మంత్రులు చేసిన ప్రకటనలో నిజాయితీ కనిపించడం లేదు. నాణ్యత మాటల్లోనే కానీ, విధానంలో కనపడలేదు. పాత సిండికేట్ విధానాన్ని ఈ కొత్త పాలసీ మళ్లీ తెర మీదికి తెచ్చే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వ దుకాణాల స్థానే ప్రయివేటు మద్యం షాపులను తీసుకురావడమంటేనే మద్యం అమ్మకాలను విచ్చలవిడిగా ప్రోత్సహించటం అవుతుంది. అధికార పార్టీకి చెందిన వారే పోటీపడి మద్యం దుకాణాలు దక్కించుకున్నారు. దీనిని సిఎం చంద్రబాబు కూడా అంగీకరించారు. మద్యం వ్యాపారులు సిండికేటుగా ఏర్పడి, పోటాపోటీగా అమ్మకాలను సాగించటానికి అవకాశం ఇచ్చినట్టవుతుంది. ఇలా వీధివీధినా మద్యం సులభంగా లభ్యం కావడం అనేది ఏ రకమైన అభివృద్ధి అన్నది ప్రబుత్వ పెద్దలు చెప్పాలి. ఇది ఓరకంగా ప్రజలను ఈ ఊబిలోకి లాగడమే తప్ప మరోటి కాదు. రెక్కాడితే కానీ డొక్కాడని వారు సంపాదించిన రోజువారీ కూలీని మద్యానికి తగలేస్తున్నారు. మద్యం ప్రియుల ఆరోగ్యాన్ని, కుటుంబ జీవనాన్ని నాశనం చేస్తుందే తప్ప ఆరోగ్యకర సమాజానికి బాటలు వేయడం లేదు. ఎన్నికల సమయంలో
మద్య నిషేధమూ, నియంత్రణ ప్రచారాస్త్రాలు అయితే, 2024 ఎన్నికల వేళ రాష్ట్రంలో నాణ్యమైన మద్యం దొరకటం లేదన్న మద్యం ప్రియుల ఫిర్యాదు ఒక ప్రచారాంశంగా మారింది. నాణ్యమైన మద్యం, బ్రాండెడ్ మద్యం, తక్కువ ధరకు మద్యం అన్న హామీలను స్వయంగా చంద్రబాబే వినిపించారు. అధికారంలోకి వచ్చాక మద్యం మీద కూడా శ్వేతపత్రం ప్రకటించి, జగన్ ప్రభుత్వం అనుసరించిన విధానం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రూ.18,860 కోట్ల మేర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. జగన్ మద్య నిషేధం తీసుకొస్తామని చెప్పి మోసగించారని, నాణ్యత లేని మద్యం అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారంటూ ఘాటుగానే విమర్శించారు. ఈ క్రమంలో ఇప్పుడు మద్యం అమ్మకాలు పెంచాలి...ఆదాయం సమకూర్చుకోవాలన్న ధోరణిలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. మద్యం ధరలు కొంత మేర తగ్గించటం, అమ్మకాల సమయాన్ని రాత్రి 9 నుంచి 10 గంటలకు పొడిగించటం, దాదాపు 4 వేల ప్రయివేటు మద్యం షాపులను ఏర్పాటు చేయటం తాము కనుగొన్న పరిష్కారాలుగా కూటమి ప్రభుత్వం ప్రకటించింది. నిజానికి దేశంలోనే అత్యధికంగా తాగుతున్న పురుషులున్న తెలంగాణా రెండోస్థానంలో ఉండడం సిగ్గుచేటు. ఇప్పుడు ఎపిలో కూడా మద్యం ప్రియులు పెరిగి ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరే ఛాన్స్ ఉంది. బ్రాండ్ మద్యాన్ని అంతటా అందుబాట్లోకి తేవటమే ఈ కొత్త పాలసీ ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. మొత్తానికి మద్యం విధానం అన్నది ప్రభుత్వాల మనుగడకు అవసరం. ప్రధాన ఆదాయ వనరుగా మద్య ఆదాయం బలపడింది. అందుకే ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాన్ని, ముఖ్యంగా కుటుంబాల స్థితిగతులను పట్టించు కోవడంలేదు. మద్యం దుకాణాలు పరిమిత సంఖ్యలో ఉండడం, వాటిని ప్రభుత్వమే నిర్వహించటం, పరిమిత వేళల్లో పనిచేయడం, డ్రై డే పాటించటం వంటివి మద్యపానంపై నియంత్రణకు దోహదపడతాయి. గుజరాత్ తరవాత బీహార్‌లో ఇప్పుడు మద్య నిషేధం అమలవుతోంది. గతంలో ఉమ్మడి ఎపి రాష్ట్రంలోనూ మద్య నిషేధం అమలయ్యింది. మహిళలు పెద్దఎత్తున ఉద్యమించి మద్యనిషేధాన్ని అమలు చేయించు కున్నారు. కానీ కొన్ని కేసులు చూపి చంద్రబాబు నాయుడు దాని దుంపతెంచాడు. ఇప్పుడేమో తక్కువ ధరకే మద్యం విక్రయాలు జరుగుతాయని ప్రభుత్వం చెబుతోంది. గత ఐదేళ్లుగా అందుబాటులో లేని డిజిటల్ పేమెంట్స్ సైతం చేయవచ్చు. దాంతో నగదు చెల్లింపు సమస్యకు చెక్ పెట్టింది కూటమి ప్రభుత్వం. నిబంధనలు కచ్చితంగా పాటించాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని మద్యం షాపు నిర్వాహకులను హెచ్చరించారు. మద్యం షాపులు గెలుచుకున్న వారు వచ్చే రెండేళ్లు నిర్వహణకు అనుమతి ఉంటుంది.



## కుల రాజకీయాలకు ప్రాధాన్యం పెరిగింది
### గెలవడంతో డబ్బులదే పెత్తనంగా మారింది
### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య ఆవేదన



విశాఖపట్టణం,అక్టోబర్ 22: మాజీ రాజ్యసభ సభ్యుడు యలమంచిలి శివాజీని ఆయన స్వగృహంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పరామర్శించారు. ఆంధ్ర ఉద్యమంలో ప్రజా ఉద్యమంలో యలమంచిలి శివాజీతో కలిసి పని చేశానని ఆయన తెలిపారు. సిద్ధాంతపర రాజకీయలు చేయకుండా కుల రాజకీయాలకు ప్రాముఖ్యత ఇస్తున్నారని.. రాజకీయాలకు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారని వెంకయ్యనాయుడు అన్నారు. శాసనసభకి రూ. 30 కోట్లు ఖర్చు చేస్తున్నారని.. తాను రాజకీయాల్లో ఉన్నపుడు ప్రజలే డబ్బులు ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారని ఆయన వెల్లడించారు. తనకు 500 రూపాయలు ఇచ్చి ఎన్నికల ఖర్చుకు వినియోగించండి అని ప్రజలే డబ్బులు ఇచ్చే వాళ్లని వెంకయ్య తెలిపారు. సిద్ధాంతపర రాజకీయాలు ఇప్పుడు ఉన్న సమాజంలో కరువు అయ్యాయన్నారు.
నేటి యువత సిద్ధాంతపర రాజకీయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. శాసనసభలో జరిగే విషయాలపై గ్రామాల్లో చర్చలు జరగడం లేదన్నారు. సోషల్ మీడియాలో కొంత మంచి కొంత చెడు జరుగుతుందని.. సమాచారాన్ని ఆయుధంగా వాడడం లేదన్నారు. ప్రసార సాధనాలకు, పత్రికలకు స్వేచ్ఛ
నిజాయితీ ఉండాలని అన్నారు. అందుకే నేటి యువతకు అవగాహన చేయడానికే విద్యార్థులతో కాలేజీలకు వెళ్లి మాట్లాడుతున్నానని తెలిపారు. విలువలతో కూడిన రాజకీయాలు, శాసనసభలో మాట్లాడే భాషలో మార్పు రావాలన్నారు. బూతులు తిట్టే రాజకీయ నాయకులకు బూత్‌లోనే సమాధానం చెప్పాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు.

## విద్యుత్ ఛార్జీల పెంపును తిరస్కరించండి
### ఈఆర్‌సికి కెటిఆర్ బృందం వినతి

హైదరాబాద్,అక్టోబర్22: విద్యుత్ ఛార్జీలు పెంచేందుకు అనుమతి ఇవ్వాలంటూ విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు దాఖలు చేసిన ప్రతిపాదనలను తిరస్కరించాలని భారాస డిమాండ్ చేసింది. సోమవారం రాష్ట్ర జెన్‌కో బహుళ వార్షిక టారిఫ్ ప్రతిపాదనలపై తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి(ఈఆర్సీ) హైదరాబాద్‌లోని కార్యాలయంలో బహిరంగ విచారణ నిర్వహించింది. దీనికి పలు వర్గాల వారు హాజరై అభ్యంతరాలు, సూచనలు ఇచ్చారు. విచారణ ముగిసిన తరవాత మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, భారాస ఎమ్మెల్యేలు, ఇతర నేతలతో కలిసి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండలి కార్యాలయానికి వచ్చి ఈఆర్సీ ఛైర్మన్ శ్రీరంగారావుకు వినతిపత్రం అందజేశారు. అనేక వర్గాలకు ఉచిత విద్యుత్ అందిస్తామంటూ చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలపై రూ.18,500 కోట్ల మేర వివిధ పేర్లతో ఛార్జీల భారాన్ని మోపేందుకు సిద్ధమైందని కేటీఆర్ ఆరోపించారు. ఈఆర్సీకి విద్యుత్ సంస్థలు సమర్పించిన 9 ప్రతిపాదనలను పక్కన పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఇళ్లకు వినియోగించే కరెంటు నెలకు 300 యూనిట్లు దాటితే కిలోవాట్‌కు స్థిరఛార్జీని రూ.10 నుంచి రూ.50కి పెంచాలని డిస్కంలు కోరాయన్నారు. దీంతోపాటు పరిశ్రమల కరెంటు ఛార్జీలను ఒకే కేటగిరీ కిందకు తేవాలంటూ చేసిన ప్రతిపాదనలు ఏమాత్రం ఆమోదయోగ్యం కావని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ ఛార్జీల పెంపు రాష్ట్ర ప్రగతికి గొడ్డలి పెట్టుగా మారుతుందని, ఇప్పటికే ప్రభుత్వ అసంబద్ధ విధానాలతో పారిశ్రామిక ప్రగతి మందగించి అనేక రంగాలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయని పేర్కొన్నారు. 2022-23 సంవత్సరానికి ఖర్చులు బాగా పెరిగాయని ట్రూఅప్ పేరుతో రూ.830 కోట్ల అదనపు వసూలు కోసం జెన్‌కో ఇచ్చిన ప్రతిపాదనలను ఎలా అనుమతిస్తారని ఈఆర్సీని విద్యుత్ రంగ నిపుణులు వేణుగోపాలరావు, తెలంగాణ పరిశ్రమల ప్రతినిధులు ప్రశ్నించారు. 2024-29 కాలానికి జెన్‌కో ప్రతిపాదించిన 'బహుళ వార్షిక టారిఫ్' ప్రతిపాదనలు కూడా ఎక్కువగా ఉన్నాయని పలువురు తెలిపారు. డిస్కంల ప్రతిపాదనలపై ఈ నెల 23న హైదరాబాద్‌లో, 24న నిజామాబాద్‌లో ఈఆర్సీ విచారణ జరపనుంది.

## తొమ్మదో అంతస్తు నుంచి దూకి టెకీ ఆత్మహత్య

హైదరాబాద్,అక్టోబర్22: రామంతపూర్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగిని ఆత్మహత్య కలకలం రేపుతోంది. రామంతపూర్ లోని సీఎస్ టెక్నాలజీ లో కస్టమర్ రిలేషన్స్ ఎగ్జిక్యూటివ్ గా విధులు నిర్వహిస్తున్న పిన్నపాటి హరిత (24) తొమ్మిదవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. తుకారం గేట్ నార్త్ లాలాగూడ, సికింద్రాబాద్ కు చెందిన పినపాటి రమేష్ (64) కు ఇద్దరు కూతుళ్లు. ఇటీవలే పెద్ద కూతురు పెళ్లి అయింది. చిన్న కూతురు హరిత క్లైంట్ సర్వీస్ సొల్యూషన్స్ లో కస్టమర్ రిలేషన్స్ ఎగ్జిక్యూటివ్ గా విధులు నిర్వర్తిస్తుంది. అక్టోబర్ 21న యధావిధిగా సాయంత్రం ఐదు గంటలకి డ్యూటీకి వెళ్లి అక్టోబర్ 22 న ఉదయం నాలుగు గంటలకు రావాల్సి ఉండగా రాలేదు.. రాత్రి 2 గంటలకు హరిత టీం లీడర్ నుంచి తండ్రి రమేష్ కి కాల్ చేసి ఈ విషయం చెప్పారు. ఆర్థిక ఇబ్బందులే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆత్మహత్యలు చేసుకోకండి: నేరెళ్ల శారద

హైదరాబాద్,అక్టోబర్22: విద్యార్థులు ఎవరు ఆత్మహత్య చేసుకోవద్దని.. కళాశాల యాజమాన్యాలు ఇబ్బందులు పెడితే నేరుగా తనకు కాల్ చెయ్యండని తెలంగాణ మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరేళ్ల శారద విద్యార్థులకు సూచించారు. హైదరాబాద్ బాచుపల్లిలోని నారాయణ కాలేజీలో ఇటీవల ఇంటర్ విద్యార్థిని అనూష ఆత్మహత్యకు పాల్పడటంతో మంగళవారం ఆమె కాలేజీకి వెళ్లారు. అనూష మృతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా.. విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై ఆందోళన వ్యక్తం చేసిననేరేళ్ల శారద.. నారాయణ జూనియర్ కళాశాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్ ఉన్న విద్యార్థిని అనూష ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని అన్నారు. అనూష మృతి నేపథ్యంలో బాచుపల్లి నారాయణ జూనియర్ కళాశాల స్టాఫ్ మొత్తాన్ని మార్చాలని ఆమె ఆదేశించారు. తాను మీడియాతో మాట్లాడుతుండగా వీడియో రికార్డు చేసిన కళాశాల సిబ్బందిపై నేరేళ్ల శారద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆర్థిక అక్షరాస్యత పై ఏపీజీవీబీ ఆధ్వర్యంలో అవగాహన

**దుమ్ముగూడెం అక్టోబర్ 22 (అక్షరం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స మండలం గౌరారం గ్రామంలో ఏపీజీవీబీ దుమ్ముగూడెం బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై గిరిజనుల లిఫ్కు అవగాహన కొరకు కళాజాతర కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒగ్గు కళాకారులచే బుర్రకథ మరియు మ్యాజిక్ షోను నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత ఆవశ్యకతను మరియు బ్యాంకు అందిస్తున్నటువంటి సేవలు కేవలం డబ్బులు దాచుకోవడమే కాకుండా బ్యాంకు కల్పిస్తున్నటువంటి బంగారం పై రుణాలు వ్యాపార సంబంధమైనటువంటి రుణాలు వ్యవసాయ అనుబంధ రంగాలైనటువంటి గొర్రెలు, గేదెల పెంపకం, పౌల్ట్రీ వ్యాపారాలకు సంబంధించిన రుణాల వివరాల ద్వారా కళా జాతర ద్వారా గిరిజన ప్రజలకు అవగాహన కల్పించారు అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెట్టిన ఖాతాలు ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన ప్రధానమంత్రి సురక్షిత భీమా యోజన ప్రమాద బీమా మొదలైన పథకాల గురించి కళాజాత ద్వారా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీజీవీబీ దుమ్ముగూడెం శాఖ మేనేజర్ దువా ప్రకాష్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులో డబ్బులు దాచుకోవడమే కాకుండా ఇతర రుణాలు కూడా బ్యాంకులు ఇవ్వడం జరుగుతుందని వారిపై అవగాహన కల్పించుకొని స్థానిక శాఖ మేనేజర్ ను సంప్రదిస్తే పూర్తి వివరాలు తెలుసుకోవడానికి వీలుంటుందని అన్నారు ఖాతాదారులకు బ్యాంకులు అందిస్తున్న సేవలను వినియోగదారులు వినియోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది గ్రామ ప్రజలు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలోని డెలిగేట్స్ ట్రైనింగ్‌కు కోట రవీందర్ రెడ్డి ఎంపిక



రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 22 అక్షరం న్యూస్: హైదరాబాదులోని గచ్చిబౌలి లో నిర్వహించే ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఇ ఎస్ సి ఐ) కు ఐ ఎన్ టి యు సి ఆర్జి-3 ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డిని ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ మినిమం వేజ్ బోర్డు కమిటీ చైర్మన్ బి జానక్ ప్రసాద్ పంపియడం జరిగింది.సింగరేణిలో సీక్రెట్ బ్యాలెట్ ద్వారా గెలిచినటువంటి యూనియన్ల ఏరియా ప్రతినిధులకు, సింగరేణి సంస్థలో సేఫ్టీ, అడ్మినిస్ట్రేషన్ మరియు వివిధ అంశాలకు సంబంధించి ట్రైనింగ్ నిమిత్తం సింగరేణి యాజమాన్యం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఇ ఎస్ సి ఐ) గచ్చిబౌలి హైదరాబాదులో ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి ఐఎన్టీయూసీ గెలిచిన 6 ఏరియాలోని వైస్ ప్రెసిడెంట్ లను జనరల్ సెక్రటరీలను కూడా పంపించడం జరుగుతుంది. కోట రవీందర్ రెడ్డి తో పాటుగా యూనియన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి సమ్మయ్య ని, జనరల్ సెక్రటరీ త్యాగరాజన్ ని కూడా ట్రైనింగ్ కు పంపించడం జరిగింది, ఈ ట్రైనింగ్ కు ఎంపిక చేసినటువంటి జనక్ ప్రసాద్ కి, నరసింహా రెడ్డి కి ధర్మపురి కి కోట రవీందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..

## తల్లాడలో కోనా కార్పస్ మొక్కలను తొలగించేది ఎప్పుడు?

**ప్రమాదకరమైన కోన కార్పస్..కోనా కార్పస్ ఈ చెట్ల వల్ల ప్రాణాపాయ వ్యాధులు సంక్రమించే అవకాశం..ఇకనైనా అధికారులు స్పందించి తొలగించాలి...**



**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 22 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల వ్యాప్తంగా పట్టణంతో పాటు పల్లె పకృతి వనంలో ఉన్న కోనా కార్పస్ మొక్కలను తొలగించాలని ప్రజల కోరుతున్నారు. కోనా కార్పస్ ఈ చెట్ల వల్ల ప్రాణాపాయ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందునా వాటిని తొలగించేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఇటీవల కాలంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగాఅనేక పట్టణాల్లో ఈ చెట్లను తొలగిస్తున్నారని, ఇక్కడ కూడా ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా చెట్లను కట్ చేసి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆ చెట్ల స్థానంలో ఆక్సిజన్ అందించే మొక్కలను అందులో భాగంగా గానుగా, వేప, పూలు, పండ్ల మొక్కలను నాటాలని కోరారు. తల్లాడ ండలంలో పల్లె ప్రకృతి వనంలో ఈ చెట్లను వేపిక పెంచారు. వెంచర్లల్లో ఉన్న కోనా కార్పస్ మొక్కలను తొలగించి ఆక్సిజన్ అందించే మొక్కలను నాటాలని కోరారు.ఇకనైనా ఉన్నత అధికారులు దృష్టి సారించి ఆ మొక్కలను తొలగించి ప్రజలకు అవసరమైన మొక్కలను పెంచి ప్రకృతిని కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## తల్లాడలో మరుగుదొడ్లు ను ఎమ్మెల్యే ప్రారంభించిన.. అందుబాటులోకి రాని మరుగుదొడ్లు..

**ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు..**
**శిధిలావస్టకు చేరుతున్న ప్రారంభించని అధికారులు..**



**ఖమ్మం/ తల్లాడ జూలై 22 (అక్షరంన్యూస్)**

ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి తల్లాడలోని మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లే దారిలో ప్రజా మరుగుదొడ్లను నిర్మించారు. అవి నిర్మాణం జరిగి నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోలేదు. మండల కేంద్రానికి ప్రజలు నిత్యం వేలాదిగా వస్తు పోతుంటారు. అదేవిధంగా ప్రధాన కార్యాలయాలు మండల పరిషత్, తహసిల్దార్, పోలీస్ స్టేషన్, బ్యాంకులు, వ్యవసాయ శాఖ, మీసేవా, ప్రధాన కార్యాలయాలన్నీ ఆ ప్రాంతంలోనే ఉన్నాయి. దీంతో నిత్యం ప్రజలు భారీగా వస్తూ పోతుంటారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా మండల కేంద్రంలోని మొదటిసారిగా ప్రజా మరుగుదొడ్లను నిర్మించారు. కానీ వాటిని ప్రారంభించకపోవడంతో మహిళలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా నిర్మించిన భవనాలు శిధిలవస్థకు చేరుతున్నాయి. ఇప్పటికే భవనాలు పగుళ్లు రావడంతో వీటిపై ప్రజలు నాణ్యత పై పలు రకాలుగా ప్రచారాలు చేస్తున్నారు. వీటిని ప్రారంభించడానికి అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారోనని ప్రజలు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కల్పించుకొని ప్రజా మరుగుదొడ్లను అందుబాటులోకి తేవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# 3 చక్రాల బండి పై మూడేళ్లు తిరిగినా దొరకని న్యాయం

**ఇప్పటికైనా దివ్యాంగురాలికి న్యాయం చేస్తారా ?**
**కలెక్టరేట్ వద్ద రోదిస్తున్న ఓ దివ్యాంగురాలైన అడబిడ్డ**
**నాకు న్యాయం చేయండి అంటూ రోదిస్తున్న దివ్యాంగురాలు...న్యాయం చేసేది ఎవరు...?**
**ఆదుకునే అధికారి లేరా...!**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.22/ అక్షరం న్యూస్**

మూడు చక్రాల బండితో మూడేళ్లుగా దాదాపు పది నుండి 15 కిలోమీటర్లు ప్రయాణిస్తూ నాకు న్యాయం చేయాలని అధికారుల చుట్టూ తిరుగుతున్న తనకు న్యాయం దొరకడం లేదని రోదిస్తున్న దివ్యాంగురాలి పై అధికారులకు మాత్రం దయ కలగడం లేదని విలేకరుల ముందు కంట తడి పెట్టిన దివ్యాంగురాలు జాటోత్ సామ్ము విజయగాదా ... వివరాల్లోకి వెళితే దివ్యాంగురాలు జాటోత్ సామ్ము వయస్సు 40 సం" వృత్తి రీత్యా గృహిణి ... దివ్యాంగురాలలైన జటోత్ సాంకు ఊరు లక్ష్మీదేవి పల్లి మండలం హర్య తండ గ్రామం భర్త వదిలివేసిన తన కుమారిడితో ఒంటరి మహిళగా జీవిస్తు తన కష్టార్జితంతో లోగడ తేది 03 జూన్ 2003 న హర్య తండ వాస్తవ్యులు బానోత్ రాజమ్మ, బానోత్ సోమ్లు వద్ద లక్ష్మీదేవిపల్లి మండలం, రేగళ్ళ రెవిన్యూ పరిధిలోని హర్యతండ గ్రామంలో గల సర్వే నెంబర్ 123/ష, నందు మింజుమలె విస్తీర్ణం 8 కుంటలు భూమిని కొనుగోలు చేసినానని ,అట్టి భూమి నుండి నేను నా కుటుంభ అవసరాల నిమిత్తము 6 కుంటలు భూమిని అమ్మినానని, మిగిలిన 2 కుంటలు భూమిని నేను నా ఇల్లు నిర్మించుకోవడానికి ఉంచుకున్నానని, ఆ ఇంటి స్థలంలో ఇంటికి రేకులు వేసుకొంటున్న తరుణంలో, అదే గ్రామానికి చెందిన అజ్మీర కిషన్ తండ్రి సామ్య అను వ్యక్తి యొక్క కొడుకులు అయిన అజ్మీర రాజా, అజ్మీర రవి అనే వారు ఆ స్థలం మాది అని నకిలీ దస్తావేజులు సృష్టించి, నాపై దాడి చేసి, నన్ను చంపుతామని బెదిరించడం జరిగిందని. అప్పుడు నేను లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసినను, పోలీస్ వారు మా వివాదాని గ్రామ పెద్ద మనుషుల మధ్య తెల్చుకొమ్మని చెప్పినారని, గ్రామ పెద్దల సమక్షములో గ్రామపంచాయితీ వారు ఆ స్థలం 2 కుంటలు నాదే నని తీర్మానం చేసి ఇచ్చినారని, తర్వాత నేను మళ్ళీ నా స్థలంలో నేను ఇల్లు నిర్మించుకునే క్రమంలో పైన తెలిపిన వారు మళ్ళీ వచ్చి నాపై నా ఇల్లు కట్టడానికి వచ్చిన కూలీ వారిపై సైతం దాడి చేస్తున్నారని, ఆక్రమంలో నా కుమారుడు వంశీ ని కూడా కొట్టినారని, అప్పటి నుండి ఇప్పటి వరకు నేను ఎప్పుడు ఇంటి నిర్మాణం చేపట్టిననూ వారు అడ్డుపడుతూ, నన్ను నా ఇల్లు కట్టే కూలీలను కూడా కొడుతూ దాడికి పాల్పడుతున్నారని, ఈ విషయమై నేను పలు మార్లు పోలీస్ వారికి ఫిర్యాదు చేసిననూ పైన తెలిపిన వారిపై ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని, అంతేకాకుండా, నేను పాల్వంచలో నివాసం ఉండటం వలన నాకు తెలియకుండా పైన తెలిపిన వారు నా ఇంటి స్థలాన్ని (2 కుంటలు) పొలం గా మార్చుకుని వ్యవసాయం చేయడానికి ప్రయత్నిస్తున్నారని, నాకు తెలిసిన తర్వాత నేను వారిని అడ్డుకున్నానని, ఈ విషయమై నేను గత 3 సంవత్సరాల నుండి పోలీస్ స్టేషన్ చుట్టూ, ఆఫీసుల చుట్టూ తిరిగుతూనే ఉన్నానని, మా గ్రామ పెద్దలు సర్పంచ్ కూడా ఆ భూమి నాదేనని, తీర్మానం చేసి చెప్పినా కూడా వీరు వదలకుండా నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, నాయొక్క భూమి కొనుగోలు దస్తావేజును ఒక కాపీని తీసుకొని రావలసిందిగ లక్ష్మీదేవిపల్లి పోలీస్ వారు గతంలో నాకు తెలిపినారని, నేను అట్టి కొనుగోలు పత్రమును తీసుకొని పోలీస్ వారిని కలిసినప్పటికీ పోలీస్ వారు పట్టించుకోవడం లేదని, ఈ విషయమై 06 ఫిబ్రవరి 2023 నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ నందు కూడా ఫిర్యాదు చేసినానని, వారు తగిన విచారణ చేయవలసిందిగా పోలీస్ వారిని ఆదేశించినారని, అయిననూ పోలీస్ వారు స్పందించడం లేదని , అది ఆమే స్థలమేఅని పంచాయతీ సెక్రటరీ దగ్గర నుండి ఎమ్మార్వో ఆఫీసు వరకి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కి పోలీస్ డిపార్ట్మెంట్ కి తెలుసు కానీ ఎవరు నాకు న్యాయం చేయలేకపోతున్నారని, నేను వికలాంగురాలుగా పుట్టడమేనా నేను చేసిన తప్పు అని కన్నీటి పర్యమైన జాటోత్ సామ్ము... అదే కనుక నిజమైతే అది దేవుని తప్పిదమేనని ఆమె రోదిస్తున్న తీరు చూపరులను కలచివేసింది. ఎన్నో సంవత్సరాలుగా ఒక వికలాంగురాలు కలెక్టర్ కార్యాలయం ,ఎమ్మార్వో ఆఫీస్ పోలీస్ స్టేషన్, ఫారెస్ట్ ఆఫీస్ కి తిరిగి తిరిగి అలసిపోయనని, ఇప్పుడైనా మా కాంగ్రెస్ గవర్నమెంట్ లో నాకు న్యాయం జరుగుతుందని ఆశతో ఉన్నానని, కావున నా యందు దయ వుంచి తగిన విచారణ జరిపి నాకు తగిన న్యాయం చేయవలసిందిగా అధికారులను కోరుతున్నానన్నారు.

# బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్‌ను కలసి వినతి

**పత్ర ని అందించిన సంచార ముస్లింలు.. సర్వే చేసి మాకు సమాన అవకాశాలు కల్పించండి..**





**ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 22 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : రాష్ట్ర అధ్యక్షుడు షేర్ ఆలీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో బీసీ కమిషన్ ముందు హాజరైన తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘ సభ్యులు తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వెనకబాటు లో జీవిస్తున్నారని కావున ముస్లింలకు ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే జరిపి ప్రత్యేకంగా గుర్తించాలని కోరారు . తెలంగాణలో ముస్లిమ్ జనాభాలో సుమారు గా సగం ఉన్న మేము ప్రస్తుతం వివిధ వృత్తుల పరంగా గుర్తించబడుతున్నము . బీసీ - ఈ కేటగిరీలో 14 తెగలు ఉన్నాయి . తెలంగాణలో సంచార ముస్లిమ్‌లు సామాజిక మరియు ఆర్థిక ప్రమాణాలలో ఎస్సీలు మరియు ఎస్టీల కంటే వెనుకబడి ఉన్నారు . సమగ్ర సర్వే వారి ప్రస్తుత పరిస్థితి మరియు అవసరాలను ఖచ్చితంగా అంచనా వెయ్యాలని అన్నారు . ఇతర సముదాయాలతో పోలిస్తే సంచార ముస్లిమ్‌లలో విద్యా సాధనలో ముఖ్యమైన వ్యత్యాసం ఉంది . సర్వే లో వారి విద్యా స్థితిని మెరుగు పరిచేందుకు ప్రత్యేకముగా గుర్తించడంలో సహాయపడుతుందని అన్నారు . సంచార ముస్లిమ్‌లు లబ్దికరమైన ఉద్యోగం పొందడంలో కష్టాలను ఎదుర్కొంటున్నారు . సర్వే డేటా లక్ష్యబద్ధమైన ఉద్యోగ సృష్టి మరియు నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను రూపొదించడంలో విలువైనది . రాజకీయ నిగమనం జనాభాలో ప్రధాన భాగాన్ని కలిగి ఉన్నా , సంచార ముస్లిమ్‌లు రాజకీయ రంగాలలో తరచుగా అణగారినట్టు గా ఉంటారు . కాబట్టీ సర్వే ఈ సమస్య యొక్క విస్తృతతను వెల్లడించడంలో మరియు దీనిని పరిష్కరించేందుకు విధానాలను రూపొందించడంలో సహాయపడుతుంది లక్ష్యమైన ప్రణాళిక అవసరంమా వెనుకబడిన స్థితిని దృష్టిలో పెట్టుకుంటే , సంచార ముస్లిమ్‌లకు ప్రభుత్వానికి ప్రత్యేక దృష్టి పెట్టేందుకు మరియు లక్ష్యబద్ధమైన ప్రణాళిక కోసం అవసరంసమగ్ర సర్వే ప్రత్యేక సంక్షేమ పథకాలు మరియు విధానాలను అభివృద్ధి చేయడానికి అవసరమైన డేటాను అందిస్తుంది . ఈ సర్వేలో సంచార ముస్లిమ్‌ల సర్వే ప్రభుత్వానికున్న వెనుకబడిన సమూహాలను అభివృద్ధి లో లక్ష్య సాధనకు పూర్తిగా సహాయ పడుతుందని మేము భావిస్తున్నామన్నారు . కాబట్టీ మా ప్రతిపాదనలు అనుకూలంగా పరిశీలించాలనీ , మా అభివృద్ధి కై సరైన నివేదిక అందించాలని కోరుతూబీసీ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు . వచ్చే సమగ్ర కుటుంబ సర్వేలో సంచార ముస్లిమ్‌లను ప్రత్యేకంగా గుర్తించాలని కోరారు . ఈ సర్వే మా సమాజం ఎదుర్కొంటున్న ప్రత్యేక సవాళ్లను గుర్తించడం లో మరియు మా సమస్యలను పరిష్కరించడంలో ఉపయోగపడుతుందన్నారు . ఈ కార్యక్రమంలో సంఘ స్థాపకులు , స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి షబ్బీర్ ,రాష్ట్ర ఉపాధ్యక్షుడు జమిల్ , యూత్ ప్రెసిడెంట్ ఎండి ఫరూక్ , దూదేకుల సంఘం అధ్యక్షుడు సత్తార్ సాహెబ్ , అడ్వకేట్ ఇస్మాయిల్ , ఖమ్మం జిల్లా సభ్యులు అక్బర్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు .

## అమరావతిలో జరుగుతున్నఅంతర్జాతీయ "డ్రోన్ సమ్మిట్"లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,

**కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో కలసి పాల్గొన్న డాక్టర్ "తుమ్మల యుగంధర్".....**



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 22 (అక్షరంన్యూస్)**

ఈ నెల 17 వ తారీఖున డిల్లీలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ గారు కేంద్ర పౌర విమాయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ని కలిసి వ్యవసాయ రంగంలో "డ్రోన్" వాడకంపై విస్తృతంగా చర్చలు జరిపిన మాట విదితమే....దానికి స్పందించిన కేంద్ర మంత్రిఇరు తెలుగు రాష్ట్రాలను"డ్రోన్ హబ్" లుగా తీర్చిదిద్దేందుకుఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాజదాని అమరావతిలోని, మంగళగిరిలో దేశంలోనే మొట్ట మొదటిసారి 5500 డ్రోన్లతో అంతర్జాతీయ "డ్రోన్ సమ్మిట్" నిర్వహించడం జరిగింది....కేంద్ర పౌర విమానయాన శాఖ,డ్రోన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా,సి.ఐ,ఎ భాగస్వామ్యంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు,ఈ సదస్సుకు ఆహ్వాన కమిటీ వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,కేంద్ర పౌర విమాయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తో కలిసి "డ్రోన్ సమ్మిట్" లో డాక్టర్ తుమ్మల యుగంధర్ పాల్గొన్నారు....ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహాయ సహకారాలతో తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని శాస్త్ర,సాంకేతిక రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తామని అన్నారు...

# కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ...

**లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్...**

**ఖమ్మం/ వైరా అక్టోబర్ 22 (అక్షరంన్యూస్)**

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా 33 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు 33,03,828 రుపాయాలు,మరియు 34 సీఎం రిలీఫ్ ఫండ్ 14,00,000 రుపాయాల చెక్కులను పంపిణీ చేసారు ' అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటుందని సమగ్ర భృతికి కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అందరూ చేయూతనివ్వాలని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న ఆర్థిక సహాయం ఆడపడుచులకు ఎంతో ఉపయోగపడుతుందని అదేవిధంగా నిరుపేద ప్రజలు వైద్య ఖర్చు నిమిత్తం హాస్పిటల్ వైద్యం చేయించుకుని ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి సీఎం సహాయ నిధి ఎంతో తోడ్పడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు,మాజీ మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ , మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, రాంపుడి రోశయ్య, పాలేటి నరసింహారావు, బోళ్ల గంగారావు, సూర్యదేవర శ్రీధర్, ఇటుకల మురళి, నరమనేని అశోక్ , మట్టూరి కృష్ణారావు , మంచాల జయరాజు, షేక్ సైదా, శీలం చంద్రశేఖర్ రెడ్డి , వేముల పుల్లారావు, వేల్పుల రామారావు, బండి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ కి అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలి...

### పేట మండల బిజెపి అధ్యక్షులు కోణం విఠల్



**మెదక్ బ్యూరో, పెద్ద శంకరంపేట్, అక్టోబర్ 22(అక్షరం న్యూస్)**

ఆదిలాబాద్ నిజాంబాద్ కరీంనగర్ మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షులు కోణం విఠల్ పేర్కొన్నారు.. మంగళవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు కొరకు ఆన్లైన్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చున్నారు.. డిగ్రీ ఒరిజినల్ మెమో.. లేదా ప్రొవిజల్ సర్టిఫికెట్.. ఓటర్ ఐడి కార్డు.. పాస్పోర్ట్ సైజ్ ఫోటో.. ఆధార్ కార్డ్ ఫోన్ నెంబర్ . ఇమెయిల్ ఐడి లతో కూడిన దరఖాస్తు ఫారాన్ని నింపి నమోదు చేసుకోవాలన్నారు.. అర్హులైన వారు తమ దరఖాస్తులను పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సమర్పించాలన్నారు.. వారి యొక్క ఎమ్మెల్సీ ఓటు హక్కును ఆన్లైన్ ద్వారా నమోదు చేస్తామని ఆయన వివరించారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్.. బొగుడాల కృష్ణ సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు..

## తడిసిన ధాన్యం కొనుగోలు చేయండి...

### జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మెన్ మచ్చేందర్



**మెదక్ బ్యూరో, నారాయణఖేడ్, అక్టోబర్ 22(అక్షరం న్యూస్):**

అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యంను కూడా ప్రభుత్వం కొనుగోలు చెయ్యాలని జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మెన్ మచ్చేందర్ పేర్కొన్నారు. ఆయన నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలను తిరిగి వర్షపు నీటితో తడిసిన వరి ధాన్యంను... క్రిష్ణపూర్ నుండి నాగధర్ చౌరస్తా వెళ్ళు దారిలో క్రిష్ణపూర్, అలీఖాన్ పల్లి గ్రామాల రైతులు రోడ్డు పై ఎండబెట్టిన వరి ధాన్యం నిన్న మొన్న కురికిన అకాల వర్షానికి తడిసి మొలకలు వచ్చే స్థితికి చేరిన ధాన్యాన్ని తమ సంస్థ సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,రైతు సోదరులలో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.... దేశానికి వెన్నెముక రైతు అనే నానుడికి న్యాయం చేయండి. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసిన లేక మొలకలు వచ్చిన గత ప్రభుత్వం మద్దత్తు ధర తో గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు బాసటగా నిలిచింది అన్నారు.కానీ నేడు పాలనలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ డిక్లరేషన్ పేరుతో రైతులను ఊరిస్తూ నాడు అమలు చేసిన రైతు బంధు కానీ రైతు భీమా కానీ అందించకుండా రైతులను దగా చేస్తుంది అన్నారు.ఎప్పటికైనా స్థానిక నాయకత్వం అధికారులను ఆదేశించి త్వరితగతిన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వడ్లు ఏ విధంగా ఉన్న కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.వారితో పాటుగా స్థానిక క్రిష్ణపూర్ ఎంపీటీసీ ఉప్పరి గుండమ్మ అంజయ్య సాగర్,నాగధర్ ఎంపీటీసీ గోపి,స్థానిక సర్పంచ్ కృష్ణ రెడ్డి,అలీఖాన్ పల్లి సర్పంచ్ రవి,ఉప సర్పంచ్ బాబు నాయక్, మార్డి గ్రామ పార్టీ అధ్యక్షులు చెన్న రెడ్డి, నాయకులు ఆకుల రాములు,గడ్డి ప్రకాష్, బైండ్ల ఇమ్మయ్య,రామా గౌడ్,కొత్తకుంట తాండా నాయకులు రవి,స్థానిక రైతులు,పాల్గొన్నారు.

## గ్రామాలలో పరిశుభ్రతపై నిర్లక్ష్యం వహించకండి

### ఎంపీడీవో శైలజ రాణి



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 22 అక్షరం న్యూస్:**

గ్రామాలలో పరిశుభ్రత తాగునీటిపై నిర్లక్ష్యం వాయించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రామగిరి ఎంపీడీవో శైలజ రాణి అన్నారు. మంగళవారం రామగిరి మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో సంబంధిత అధికారులు గ్రామ సెక్రటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో డయేరియా రాకుండ సురక్షితమైన త్రాగు నీటి సరఫరాజరగాలని,అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్త ల గురించి పంచాయతీ కార్యదర్శులకు వివరించడం జరిగింది.మిషన్ భగీరథ వాటర్ గ్రామ పంచాయతీ అవసరాలకు సరిపడా సప్లై కాని సందర్భాల్లో గ్రామ పంచాయతీ నీటి వనరు లను వాడేటప్పుడు ఏ ఈ, ఆర్డబ్ల్యూఎస్ పరిశీలించిన పిదప నే ఆ నీటిని సప్లై చేయాలని, ప్రతీ రోజు క్లోరినేషన్ చేయాలని, దాని రీడింగ్ ఆశ కార్యకర్తల ద్వారా చేయించాలని తెలుప డం జరిగింది. ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ శృతి, ఎంపీవో ఉమేష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ కు ఘన సన్మానం.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 22 అక్షరం న్యూస్ .**

సుల్తానాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియమితులైన సంధర్భంగా సుల్తానాబాద్ మున్సిపల్ 13వ వార్డ్ కాంగ్రెస్ ఇంచార్జ్ సిద్ద తిరుపతి మంగళవారం రోజు అంతటి అన్నయ్య గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరికీ ఆత్మీయుడైన సీనియర్ నాయకులు అన్నయ్య గౌడ్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా పదవీ స్వీకరించడం పై హర్షం వెలిబుచ్చారు. భవిష్యత్తు లో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని అకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భూత గడ్డ వెంకటయ్య,చోప్పరి రాజలింగం వేగోలపు కరుణాకర్ గౌడ్ చీకట్ల రాజయ్య, చీకట్ల సారంగపాణి, కనుకుంట్ల శ్రీనివాస్, కంకణాల మధుకర్, చొప్పరి వెంకటేశం. సాయి కిరణ్ తది తరులు పాల్గోన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ఎస్ జండా ఎగరవేయాలి



ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), అక్టోబరు 22**

: భారత రాష్ట్ర సమితికి పూర్వ వైభవం రావడం ఖాయమని అందుకోసం ప్రతి ఒక్కరు అంకిత భావంతో కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని రామన్నగూడెం గ్రామంలో జిల్లా బీఆర్ఎస్పి కో-ఆర్డినేటర్ రావుల తిరుమల్ రెడ్డి స్వగృహం వద్ద మంగళవారం జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అంతకు ముందు ఇటీవల మృతి చెందిన తిరుమల్ రెడ్డి నానమ్మ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పది నెలలలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విసుగు చెందారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ కు అఖండ విజయం సాధించి పెట్టి కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య. రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవ రెడ్డి, సతీష్ రెడ్డి, మల్లిగారి రాజు, వై, కుమార్ గౌడ్, ముసిపట్ల విజయ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు పటిష్ట ఏర్పాట్లు పూర్తి చేయాలి

**.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సన్న, దొడ్డు రకాల ధాన్యానికి వేరు వేరు కౌంటర్, కాంటాలు ఏర్పాటు**

**ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల వ్యవధిలో రైతులకు చెల్లింపులు**

**ధాన్యం కొనుగోలు ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్-22 అక్షరం న్యూస్**

ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ సంబంధించిన ధాన్యం కొనుగోలుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 కు సంబంధించి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు పై అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ తొ కలసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు సంబంధించి జిల్లాలో పటిష్ట కార్యాచరణతో 300కు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. గతానికి భిన్నంగా ఈ సీజన్ నుంచి సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కౌంటర్లు, కాంటాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. ధాన్యం కొనుగోలుకు అవసరమైన మేర గోనె సంచులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడిచి పోకుండా టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులలో ప్రచారం కల్పించాలని, అదే విధంగా సన్న రకం దాన్యం గుర్తింపు పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు. బస్తాలలో నింపిన ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు మిల్లులకు తరలించేలా రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో ప్యాడ్ క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని , టెంట్, త్రాగు నీరు, కుర్చీలు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. తాళ్ళు, తరుగు అంశంలో అవకతవకలు చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాలలో సాగు చేసిన ధాన్యం వివరాలు వ్యవసాయ శాఖ నుంచి తీసుకొని దానికి తగిన విధంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డి.సీ.ఓ. శ్రీమాల , డి.ఆర్.డి.ఓ.రవీందర్, డి.ఎం.శ్రీకాంత్, డి.ఎం.ఓ.ప్రవీణ్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసే దిశగా చర్యలు

**.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష 28 సూపర్ వైజర్లకు, 28 యాక్టివ్ టీచర్లకు ముందస్తుగా శిక్షణ అందించాలి**

**3 నుంచి 6 సంవత్సరాల వయసు గల పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య**

**పూర్వ ప్రాథమిక విద్య పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్-22 అక్షరం న్యూస్**




మన జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో అందించే పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఖరీఫ్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పూర్వ ప్రాథమిక విద్య పై అజీమ్ ప్రేమ్ జీ సంస్థ ప్రతినిధులు, రాష్ట్రస్థాయి బృంద సభ్యులు, సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.పూర్వ ప్రాథమిక విద్యను అంగన్వాడీ కేంద్రాలలో బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలను అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సభ్యులు శ్రీనివాసరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ, జూన్ మాసం నుంచి అక్టోబర్ వరకు సంగారెడ్డి జిల్లాలో అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సహకారంతో అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య పకడ్బందీగా అమలు చేయడం జరిగిందని, ప్రస్తుతం అదే స్థాయిలో మన జిల్లాలో అమలు చేసేందుకు అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సహకారం అందించడానికి ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో 3 నుంచి 6 వయసు గల పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య సిలబస్ బోధించేందుకు వీలుగా తీసుకోవాల్సిన చర్యలు, పాటించాల్సిన బోధన పద్ధతులు, తదితర అంశాల పై అజీమ్ ప్రేమ్ జీ సంస్థ ఆధ్వర్యంలో 28 సూపర్ వైజర్లకు, 28 యాక్టివ్ టీచర్లకు వచ్చే నెల ప్రత్యేక శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. ఈ శిక్షణ వినియోగించుకొని సూపర్వైజర్లు, యాక్టివ్ టీచర్లు ప్రతినెల నిర్వహించే సమావేశాలలో బోధన పద్ధతులు, పూర్వ ప్రాథమిక విద్య అమలుకు చర్యల పై ఇతర అంగన్ వాడి టీచర్లకు అవగాహన కల్పిస్తారని అన్నారు. మన అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల హాజరు శాతం పెంచుతూ వారికి మంచి పూర్వ ప్రాథమిక విద్య అందే విధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతినిధులు రాహుల్, అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సభ్యులు శ్రీనివాసరావు, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్ రావు ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 4 నుంచి టాస్క్ సెంటర్‌లో మొదటి బ్యాచ్

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**2022, 2023,2024 బ్యాచ్ డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు పేరు నమోదు చేసుకోవాలి**

**అక్టోబర్ 30 లోపు ఆసక్తిగల అభ్యర్థులు శిక్షణ కోసం తమ పేరు నమోదు చేసుకోవాలి**

**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్-22 అక్షరం న్యూస్**

జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ కేంద్రంలో మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు నవంబర్ 4 తారీఖు నుంచి ప్రారంభమవుతాయని, ఆసక్తిగల యువతీ యువకులు తమ పేర్లను అక్టోబర్ 30 లోపు నమోదు చేసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టాస్క్ అనేది పరిశ్రమకు నాణ్యమైన మానవ వనరులు, సేవలను అందించే లక్ష్యంతో పరిశ్రమలకు %ఉ% అకాడెమియా మధ్య సమన్వయాన్ని తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన లాభాపేక్ష లేని సంస్థ అని, టాస్క్ పెద్దపల్లి రీజినల్ సెంటర్‌లో నవంబర్ 4 నుండి మొదటి బ్యాచ్ 2022,2023,2024 సంవత్సరంలో డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం పేరు నమోదు చేసుకోవాలని అన్నారు.

టాస్క్ ద్వారా కనీసం 10 రోజుల సాఫ్ట్ స్కిల్స్ , ఇంటర్వ్యూ స్కిల్స్, ఐటీ స్కిల్స్ పై శిక్షణ అందించడం జరుగుతుందని, ఈశిక్షణలో మీ పేరు నమోదు చేసుకోవాలంటే టాస్క్ కార్యాలయాన్ని (పాత %వీణా% భవనం) సందర్శించి ఇంచార్జి నిశాంత్ ను కలిసి వివరాలు తెలపాలని, అక్టోబర్ 30 లోపు పేరు నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.విద్యార్థుల నైపుణ్యానికి తగ్గట్టుగా వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతున్నది , ఇట్టి శిక్షణలో ఇంగ్లీషు, ఇతర టెక్నికల్ స్కిల్స్ పెంచేందుకు దోహదపడుతాయని , శిక్షణ తరువాత ప్లేస్ మెంట్ డ్రైవ్ చేయడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని, మరిన్ని వివరాలకు 9533308928 నందు సంప్రదించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ఓబీ మట్టిని అమ్ముకుంటున్న సింగరేణి అధికారి మండల ట్రాక్టర్ అసోసియేషన్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 22 అక్షరం న్యూస్:**

భూ నిర్వాసితుల ఇండ్ల నిర్మాణం కొరకు సింగరేణి ఆర్జీ-3 యజమాన్యం వెసులుబాటు కల్పించిన ఓబీ మట్టిని కాంట్రాక్టర్లతో కలిసి సింగరేణి అధికారి అమ్ముకుంటున్నాడని రామగిరి ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు ఆరోపించారు. మంగళవారం రత్నాపూర్ లో గల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్విరాన్మెంట్ అధికారి నాగేశ్వర్ రావు, జేసిబి ఓనర్ అరేపల్లి శ్రీనివాస్ తో కలిసి, స్థానిక ఒకరిద్దరు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై భూ నిర్వాసితులకు సింగరేణి యజమాన్యం కేటాయిస్తున్న ఓబీ మట్టిని అమ్ముకొని అక్రమ దానర్జనకు తెరాలెపరన్నారు. అన్ని అనుమతులతో ఓబీ మట్టిని రవాణా చేస్తున్న మా పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు స్పందించి, సమగ్ర విచరణ జరిపి, ఇకనైనా భూనిర్వాసులకు కేటాయించిన ఓబి మట్టి అన్యాక్రాంతం కాకుండా చూడాలని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు నాడం లింగయ్య, , జూలపల్లి సత్తన్న, జీకే యాదవ్, తీగల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం





**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), అక్టోబరు 22, అక్షరం న్యూస్.**

పట్టణం లోని శ్రీవాణి డిగ్రీ పీజీ కళాశాలలో మంగళవారం రోజు విద్యార్థులకు మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం ఎర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంటీ నేరోటిక్స్ బ్యూరో ఏ.సి.పి ఉపేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,యువత మాదకద్రవ్యాలకు అలవాటై విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల బారిన పడకుండా విద్యార్థులు తమ జీవితాశయాల పై ఫోకస్ చేయాలని సూచించారు. అనంతరం సి.ఐ కృష్ణమూర్తి మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం గురించి ఎవరికైనా తెలిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 14446 కు ఫోన్ చేయాలని, వెంఠనే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ మాట్లాడుతూ యుక్త వయసులో విద్యార్థులు మత్తు పదార్థాల ఆకర్షణ లోనయ్యే అవకాశం ఉంటుందని యువత జాగ్రత్తగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సింధుజ ప్రిన్సిపల్ బండారి కమలాకర్ బాలసాని శ్రీనివాస్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కొమరం భీమ్‌కు నివాళులర్పించిన శ్రీధర్ బాబు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 22 అక్షరం న్యూస్:**

ఆదివాసీ పోరాటయోధుడు, గిరిజనుల ఆరాధ్య దైవం కొమురం భీమ్ జయంతి సందర్భంగా శాసనసభ మెంబర్స్ లాంజ్ లో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన పోరాట పటిమని గుర్తు చేసుకున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, విప్ లు ఆది శ్రీనివాస్, రామచంద్ర నాయక్, పి ఏ పిఎసి చైర్మన్ అరికేపూడి గాంధీ, శాసనసభ్యులు వడుమ బొజ్జ, శాసనమండలి సభ్యులు బోగారపు దయానంద్, లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు తదీతరులు పాల్గొన్నారు.

## జీతాలు రాక ఇబ్బందులు పడుతున్న స్వచ్ఛ భారత్ డ్రైవర్లు, హెల్పర్లు

### కార్మికుల గుర్తింపు కార్డులు ఇవ్వాలి బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : యెర్రా కామేష్



**భద్రాద్రి జిల్లా పాల్వంచ అక్టోబర్.22 అక్షరం న్యూస్**

పాల్వంచ మున్సిపాల్టీలో విధులు నిర్వర్తిస్తున్న స్వచ్ఛ భారత్ డ్రైవర్లకు , హెల్పర్లకు మున్సిపాలిటీ ద్వారా జీతాలు ఇవ్వాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో స్వచ్ఛ భారత్ డ్రైవర్లు, హెల్పర్ లుగా నాలుగున్నర ఏళ్ళుగా విధులు నిర్వర్తిస్తూ జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఏనాయకుడైనా ఎన్నికల ముందు గెలిపిస్తే జీతాలు ఇప్పిస్తామని హామీ ఇవ్వడం గెలిచాక ముఖం చాటేయడం పరిపాటిగా మారిందని విమర్శించారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనులు చేయడం మూలంగా మున్సిపాలిటీకి అవార్డులు వచ్చిన సంగతి మరువొద్దన్నారు. గతంలో మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్ విధులు నిర్వహించిన సమయంలో కార్మికులకు ఇచ్చిన గుర్తింపు కార్డులను అతను బదిలీపై వెళ్ళగానే అట్టి గుర్తింపు కార్డులను సైతం ప్రస్తుత మున్సిపల్ అధికారులు తీసుకొని కార్మికులకు ఇవ్వకుండా వారి వద్ద పెట్టుకున్నారని ఇది సరైంది కాదని కార్మికుల గుర్తింపు కార్డులు కార్మికులకు ఇవ్వాలన్నారు. జిల్లా అధికారులు, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి స్వచ్ఛ భారత్ డ్రైవర్లు, హెల్పర్ లకు జీతాలు ఇవ్వాలని లేనియెడం దశల వారీగా కలిసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలతో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈదీక్షలకు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోనిశెట్టి వెంకటేశ్వర్లు, న్యూడెమోక్రసీ నాయకులు నిమ్మల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు గద్దెల రమేష్ ఎస్.కె.భాషా, కాపు సంఘం నాయకులు చిన్నంశెట్టి రంగారావులు సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో కాకటీ హుస్సేన్, దద్ధాల కార్తీక్, రాయల పార్వతి, వేముల రమణ, గూగులోత్ సరోజ, కాంపెల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం

### జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న టీయూడబ్ల్యూజే.



**శేరిలింగంపల్లి అక్టోబర్ 22 అక్షరం ప్రతినిధి**

శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న యూనియన్ టీయూడబ్ల్యూజే అని యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు అభిప్రాయపడ్డారు. టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో గతంలో ప్రభుత్వం నుంచి భారీ ఎత్తున నిధులను తీసుకువచ్చి జర్నలిస్టుల సంక్షేమం కోసం వెచ్చించిన ఘనత టియుడబ్ల్యూజేదని అన్నారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నియోజకవర్గ పరిధిలోని చందానగర్ లో నిర్వహించారు. చందానగర్ లోని పీజెఆర్ స్టేడియంలో నిర్వహించిన ఈ సమావేశానికి టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ లు హాజరయ్యారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని దాదాపు 120 మంది జర్నలిస్టులు పాల్గొన్న ఈ సమావేశంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టులను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వాములను చేసి రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఘనత టియుడబ్ల్యుజేదని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం మీడియా అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు అల్లం నారాయణ సారథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఎనలేని కృషి చేసిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న అక్రిడేషన్ కార్డుల కంటే రాష్ట్ర ప్రత్యేక రాష్ట్రంలో రెండింతల కార్డులను జారీ చేయించిన ఘనత టీయూడబ్ల్యుజెదని అన్నారు. జర్నలిస్టుల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డులను సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. టీయూడబ్ల్యూజేను విమర్శించే ఇతర యూనియన్లు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయి నిధులను రాబట్టాలని సవాలు విసిరారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో దశాబ్దాలుగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న సొంతింటి కలను సాకారం చేసేందుకు ముందుకు వచ్చిన టియుడబ్ల్యూజే, అందుకు అనుగుణంగా నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు చందానగర్ లోని సర్వేనెంబర్ 174లో ఒక ఎకరం స్థలాన్ని మంజూరు చేయించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. దీంతోపాటు ఈ భూమి పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లోని మరో 1 ఎకరం స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని టియుడబ్ల్యూజే తీవ్ర ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి గత ఫిబ్రవరిలో వినతి పత్రం సమర్పించి సదరు స్థలం కోసం క్రమం తప్పకుండా ఎమ్మెల్యే, అధికారులు, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకు వెళుతున్నామని అన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ప్రభుత్వ పెద్దలు, అధికారుల సహకారంతో త్వరలోనే జర్నలిస్టుల సొంతింటి కలను పూర్తిస్థాయిలో సహకారం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.టీయూడబ్ల్యూజే లో చేరిన పలువురు సీనియర్ జర్నలిస్టులు. శేరిలింగంపల్లి సీనియర్ జర్నలిస్టులు టిఎస్ యుడబ్ల్యూజే నుండి టియుడబ్ల్యూజేలో చేరారు. రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో టీఎస్ యు డబ్ల్యూజే ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కే శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు మల్లేష్ తదితరులు టీయూడబ్ల్యూజేలో చేరారు. ఈ సందర్భంగా కొత్తగా యూనియన్ లో చేరిన వారిని శాలువాలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, టెంజు సలహాదారుడు రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్, కోశాధికారి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు గౌడుగు శ్రీనివాస్, సురేష్, ఖదీర్, రాజు, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కె. కిషోర్ కుమార్, ప్రధాన సలహాదారులు ఎంఎం బేగ్, మారుతి కుమార్, సహాయ కార్యదర్శులు ఎల్లేష్, రాజేష్ గౌడ్, మల్లేష్ గౌడ్, అనిల్ కుమార్, రాజేష్ లతో పాటు జర్నలిస్టులు సుధాకర్, సతీష్ కుమార్, కృష్ణ సాగర్, రాజు సాగర్, కృష్ణ, ప్రభాకర్ రెడ్డి, కృష్ణమా చారి, హేమంత్ రెడ్డి, రామస్వామి,సత్యం, ఆనంద్ గౌడ్, శర్ఫుద్దీన్, శశిధర్ శాస్త్రి, సురేష్, మహేష్, శివ కుమార్, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ కుమార్, కృష్ణ, శైలజ, మల్లేష్ ,మూర్తి, దేవేందర్, బండి రామకృష్ణ గౌడ్, శేఖర్ యాదవ్, శ్యామ్, రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పై మదర్ తెరిసా విద్యార్థులకు అవగాహన

**పెద్దపల్లి రూరల్ అక్టోబర్ 22 అక్షరం న్యూస్**

మదర్ తెరిసా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా మా కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సుని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపెల్లి జిల్లా ఎసిపి ట్రాఫిక్ ఏసిపి నరసింహులు మరియు ట్రాఫిక్ సిఐ అనిల్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేశారుఈ కార్యక్రమంలో విద్యార్థులకు రోడ్డు భద్రత మరియు రోడ్డు నిబంధనల గురించి అవగాహన అని తెలిపారుఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి నర్సింలు,సీఐ అనిల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తోడుపునూరి శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు



## వివిధ రకాల పంటల గూర్చి రైతులకు అవగాహన



చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 22 (అక్షరం న్యూస్ )

రైతు నేస్తం, ఆయిల్ పామ్ ట్రైనింగ్ ను చొప్పదండి లోని రైతు వేదిక లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వరి పంట సాగు మెళుకువలు చీడపీడలు, ఎరువుల యాజమాన్యం ,అంతేకాకుండా ఆయిల్ పామ్ ట్రైనింగ్ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఏవో వంశీకృష్ణ ,ఏఈవో లు,హార్టికల్చర్ ఆఫీసర్, %జ%రైతులు పాల్గొన్నారు

## కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 22/అక్షరంన్యూస్:

పోలీసు అమరవీరుల సం స్మరణ వారోత్సవాలలో భాగంగా మంగళ వారం ఎల్లారెడ్డి జిల్లా పరిషత్ బాలికల పా ఠశాల మోడల్ డిగ్రీ కళాశాలలో ఎస్సై బొజ్జ మహేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారుమోడల్ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు తెలంగా ణ డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో పాత్ర గురించి విద్యార్థులకు విచక్షణతోకూ డిన మొబైల్ ఫోన్ వాడుక గురించిపోటీలు నిర్వహించారు పోటీలో గెలుపొందిన వారి కి మొదటి, ద్వితీయ బహుమతులు అంద జేస్తామని తెలిపారు

## చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గా నిజానపురం చందు నియామకం

### చందూని నీయామకం చేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి/ కరీంనగర్,అక్టోబర్ 22 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నీజాపురం చందు ని నియమించిన సందర్భంగా చొప్పదండి పట్టణ మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ వలీ ఖాన్ నిజాపురం చందు గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మండల అధ్యక్షుడు మహమ్మద్ జహంగీర్. రజాక్ ముస్తఫా. ఖాజఅలీ. పాషా మరియు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తిప్పారపు భాస్కర్ కు నివాళులు అర్పించిన... వారాల రమేష్ యాదవ్



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )అక్టోబర్ 22:

మండలం లోని శ్రీమన్నారాయణ పురం గ్రామానికి చెందిన తిప్పారపు మమత మండల మహిళా అధ్యక్షురాలు, భర్త తిప్పారపు భాస్కర్ అనారోగ్యంతో మంగళవారం మృతిచెందగా రఘునాథపల్లి మండలం బి, ఆర్, ఎస్ పార్టీ అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ శ్రీమన్నారాయణపురం లో తిప్పారపు భాస్కర్ పార్థివ దేహాన్ని సందర్శించి,పూలమాల వేసి నివాళులర్పించి తీవ్ర దిగ్భ్రాంతికి లోనై విషాదం వ్యక్తం చేసి కుటుంబాన్ని పరామర్శించి వారికీ తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి వారికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు గూడ కిరణ్, జనగామ వ్యవసాయ కమిటీ మాజీ డైరెక్టర్ శివరాత్రి రాజు,గ్రామ శాఖ అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్ గౌడ్. పాక్స్ డైరెక్టర్ తూడి అంజయ్య.నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ తిప్పరపు రమ్య,సీనియర్ నాయకులు దేవునూరి మల్లయ్య నిడిగొండ గ్రామ శాఖ అధ్యక్షులు తిప్పరపు బాబూరావు, సోషల్ మీడియా ఇంచార్జ్ జోగు శ్రీకాంత్ మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, పార్టీ ప్రతినిధులు మరియు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్స్ పంపిణీ

### పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





జనగామ జిల్లా/ రఘునాధపల్లి/( అక్షరం న్యూస్) అక్టోబర్ 22 :గౌడ కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా కాటమయ్య రక్షక కవచం ఉపయోగపడుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కాటమయ్య రక్షక కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి గీత కార్మికులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గీత కార్మికులకు అవసరమైన సహాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. చెట్టుపై నుంచి జారి పడిపోయి ప్రమాదాల బారిన పడకుండా కాటమయ్య రక్షణ కిట్లను అందిస్తున్నామని అన్నారు. గౌడ కులస్తులకు ఇప్పటికే పెన్షన్ అందిస్తున్నామని, ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి పడి చనిపోయిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచి ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను అందిస్తున్నామని తెలిపారు, నియోజకవర్గంలో ఈ వృత్తిలో ఎక్కువ మంది కొనసాగే విధంగా గౌడన్నలకు గ్రామాలవారిగా ట్రైనింగ్ ఇచ్చి సేఫ్టీ కిట్స్ అందే విధంగా చూడాలని అధికారులకు సూచించారు,ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టే సమయానికి ఆర్థికంగా రాష్ట్రం బాగా దెబ్బతిన్నదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పు చేస్తే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతి నెలా రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే 18 వేల కోట్ల ఆదాయంలో 6 వేల కోట్లు అప్పుల వడ్డీలకే ఖర్చు అవుతుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమం అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనకాడటం లేదని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం గడిచిన పదేళ్లలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని అన్నారు. రాజకీయం అంటే తప్పుడు నిర్వచనం వచ్చే విధంగా గతంలో ఉన్న పెద్దలు వ్యవహరించారని ఎమ్మెల్యే ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో రాజకీయం అంటే అభివృద్ధి, సంక్షేమం ప్రజా సమస్యల పరిష్కారమనే కొత్త నిర్వచనంతో ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలందరి సహకారం ఉండాలని పేర్కొన్నారు. అనంతర%శీ% నియోజకవర్గ పరిధిలోని 52 మంది లబ్ది దారులకు 15లక్షల 44 వేల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, వ్యవసాయ కమిటీ అధ్యక్షురాలు లావణ్య, వైస్ చైర్మన్ ఐలయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ విద్యుత్ శాఖ అధికారిగా రాయల ప్రసాద్...



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 22 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల విద్యుత్ శాఖ అధికారిగా రాయల ప్రసాద్ మంగళవారం తల్లాడ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఏఈ ఏ.రాజేష్ బదిలీ అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నూతన ఏఈ ప్రసాద్ మాట్లాడుతూ మండలములో విద్యుత్ సమస్యలు పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సందర్భంగా మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఈ. కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## బాధ్యతగా పని చేయాలి...జిల్లా పంచాయతీ అధికారి



ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 22(అక్షరం న్యూస్)

ఓదెల. మండల పరిషత్ కార్యాలయం జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్, వివిధ గ్రామాల కరోబార్ లు మరియు మంచినీటి సహాయకులు అందరితో రివ్యూ మీటింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూప్రతిరోజు ఇంటింటికి ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ చేయాలని గ్రామంలోని సిగ్రిగేషన్ షెడ్ యూజింగ్, కంపోస్ట్ తయారీ, గ్రామంలో ప్లాస్టిక్ కలెక్షన్ చేయాలని గ్రామంలో ఇంటి పన్ను కలెక్షన్, ట్రేడ్ లైసెన్స్, ఇంటి నిర్మాణ అనుమతులపై, మంచినీటి ట్యాంకులు శుభ్రపరచడం, గ్రామీణ మంచినీటి సరఫరా అధికారులను ఆదేశించారు ప్రతి పనిని బాధ్యతగా నిర్వహించాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ జగదీష్ ఎంపీడీవో జీ తిరుపతి ఎంపీఓ ఎండి షబీర్ భాష పంచాయతీ కార్యదర్శులు మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా ఏయ్ లు పాల్గొన్నారు.

## 25న రాష్ట్ర గవర్నర్ పర్యటనకు సిద్ధమవ్వాలి..

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
- రాష్ట్ర గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్..



ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 22 (అక్షరంన్యూస్)

ఈ నెల 25న జిల్లాలో రాష్ట్ర గవర్నర్ పర్యటిస్తారని, పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర స్థాయిలో భారత రాష్ట్రపతి ప్రతినిధి అని, ప్రోటోకాల్ పరంగా అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు. అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు.ఈ నెల 25న మధ్యాహ్నం ఎన్ఎస్పి గెస్ట్ హౌజ్ చేరుకొని, మధ్యాహ్నం 2.00 గంటలకు కలెక్టరేట్ చేరుకుంటారని, గంటపాటు జిల్లా అధికారులతో ఇంటరాక్ట్ అవుతారని, మ. 3.00 గంటల నుండి ప్రసిద్ధ కవులు, కళాకారులు, రాష్ట్ర, కేంద్ర అవార్డు గ్రహీతలతో ఇంటరాక్ట్ అవుతారని, సాయంత్రం 4.00 గంటలకు హైదరాబాద్ బయలుదేరుతారని అదనపు కలెక్టర్ అన్నారు.జిల్లా అధికారులతో ఇంటరాక్ట్ సందర్భంగా అన్ని శాఖలకు సంబంధించి ఇక చక్కటి పిపిటి రూపకల్పన చేయాలని, ఇందుకు సంబంధించి బుధవారం మధ్యాహ్నం లోగా తమ తమ శాఖలకు సంబంధించి స్లైడ్స్ పంపాలన్నారు. అధికారులు తమ శాఖల కార్యకలాపాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. శాఖలకు సంబంధించి స్టాళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు, కాన్వాయ్ లో అంబులెన్స్ ప్రోటోకాల్ తో ఉండాలని, జిల్లా అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ పద్మశ్రీకాంత్ కు సన్మానం



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/అక్టోబర్ 22/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ను జిల్లా పద్మశాలి సంఘం నాయకులు సన్మానించారు జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు లక్ష్మీనరసయ్య బాన్సు వాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ ఎల్లారెడ్డి పద్మశాలి సంఘం నాయకులు ద శరథంషేర్ల వెంకటేశంలుశాలువాతో ఘనం గా సన్మానించి పుష్ప గుచ్ఛం అందించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీ కాంత్ మాట్లాడుతూ పద్మశాలి సంఘాలకు ప్రభుత్వ పరంగావచ్చేపథకాలను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సహకారంతో అం దించడానికి కృషి చేస్తానని అన్నారు ఈ కా ర్యక్రమంలో అడ్వకేట్ పద్మ పండరి భూమే శ్వర్ తదితరులు పాల్గొన్నారుమున్సిపల్ కార్మికుడి కుటుంబానికి బజాజ్ ఇన్సూరెన్స్ చెక్కు ను అందించిన చైర్మన్ పద్మ శ్రీకాంత్

ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో విధు లు నిర్వహిస్తూ మృతి చెందిన సపాయి కా ర్మికుడు దుర్గయ్య కుటుంబానికి మున్సిప ల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ఇన్సూరెన్స్ చెక్కు ను అందించారు దుర్గయ్య మృతి చెందడం తో అతడికి సంబంధించిన బజాజ్ ఇన్సూ రెన్స్ ద్వారా మంజూరైన 80 వేల రూపా యల చెక్కును కుటుంబ సభ్యులకు అం దించారు కార్యక్రమంలో బజాజ్ఇన్సూరె న్స్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది ఉన్నారు

## రోడ్డు మంజూరుకు కృతజ్ఞతగా పాలాభిషేకం

ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 22(అక్షరం న్యూస్)

కనగర్తి గ్రామం పెద్దమ్మ నగర్ నుండి హరిపురం గ్రామం వరకు రోడ్డు నిర్మాణానికి మంజూరు చేయించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావుకు మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించిన రెండు గ్రామాల ప్రజా ప్రతినిధులు ప్రజలు ఈ సందర్భంగా గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి కోట సత్యనారాయణ రెడ్డి పిట్టల రవికుమార్ గోపు నారాయణరెడ్డి గుండేటి ఐలయ్య యాదవ్ చొప్పరి రాజయ్య కందుల సదాశి మధు విజయేందర్ రెడ్డి .అంబాల కొమురయ్య సామ శంకర్ తోపాటు



కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రాయోజిత పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి..



- ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి
- పాఠశాల హెడ్ మాస్టర్ పై విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలి...
- ఆసుపత్రి నిర్మాణం పనులు సకాలంలో పూర్తి చేయని కాంట్రాక్టర్ల పై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించాలి.
- ఖమ్మం జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహణ...

ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 22 (అక్షరంన్యూస్)

జిల్లాలోని ప్రజలకు కేంద్ర ప్రాయోజిత పథకాల లబ్ది పొందేలా అధికారులు పని చేయాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, మాలోతు రాందాస్ నాయక్ లతో కలిసి నిర్వహించారు.

దిశ సమావేశంలో ప్రస్తుతం వారి శాఖల పరిధిలో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు,

రాబోయే 3 నెలల కాలంలో నిర్దేశించుకున్న లక్ష్యాలు, తదితర అంశాలపై జిల్లా సంక్షేమ అధికారి, జీఎం పరిశ్రమలు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ఈఈ హౌసింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్, జాతీయ రహదారులు, విద్యుత్ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు నివేదికలు వివరించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, బ్యాటరీ ఆధారిత వాహనాలను అవసరం, అర్హత ఉన్న దివ్యాంగులకు అందించేందుకు కేంద్ర అధికారులను ఫాలో అప్ చేస్తూ క్యాంపు నిర్వహణ కోసం కృషి చేయాలని, జిల్లా వ్యాప్తంగా అవసరమైన బ్యాటరీ ట్రై సైకిళ్లు నివేదిక తయారు చేయాలని అధికారులకు సూచించారు.పరిశ్రమల ప్రోత్సాహానికి తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలపై గణాంకాలతో పక్కా నివేదిక తయారు చేయాలని అన్నారు. జిల్లాలో పత్తి పంట అధికంగా పండుతూ జిన్నింగ్ మిల్లులు లేని క్లస్టర్లను గుర్తించాలని, అక్కడ సిసిఐ ద్వారా జిన్నింగ్ మిల్లుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎంపి అధికారులకు సూచించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే ఫిర్యాదు ప్రకారం సంబంధిత పాఠశాల హెడ్మాస్టర్ పై వేరే మండలాలకు చెందిన అధికారులతో విచారణ నిర్వహించి ఆ నివేదికను నేరుగా జిల్లా కలెక్టర్, ఎంపీకి అందజేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం, అవినీతికి పాల్పడే సిబ్బంది, అధికారులను ఉపేక్షించేది లేదని ఎంపీ తెలిపారు.

సత్తుపల్లిలో మంజూరైన ఆసుపత్రులలో సకాలంలో పూర్తి చేయని కాంట్రాక్టర్లపై ఉన్నతాధికారులకు కలెక్టర్ ద్వారా నివేదిక సమర్పించాలని ఎంపీ సూచించారు. జిల్లాలో మంజూరైన జాతీయ రహదారుల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి పెండింగ్ భూ సేకరణ పూర్తి చేసి జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించాలని అన్నారు. జిల్లాలో చేపట్టే రోడ్డు మరుమ్మత్తు పనులు నాణ్యతతో పకడ్బందీగా చేపట్టాలని ఎంపీ సూచించారు.

అటవీ ప్రాంతం నుంచి వచ్చే ఇసుకను సొంత అవసరాలకు ప్రజలు వాడుకునేందుకు గల అవకాశాలను పరిశీలించి అనుమతించాలని ఎంపీ అధికారులను కోరారు. యాసంగి నుంచి పంట బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. రైతుల తరపున భీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించాలని, దీనికోసం ప్రత్యేకంగా ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీ జిల్లా కలెక్టర్ కు సూచించారు.సమావేశంలో లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి జిల్లాలో నూతనంగా అవసరం ఉన్న అంగన్వాడి భవనాలు, మరమ్మత్తులకు గురైన భవనాల మొదలగు వివరాలను పార్లమెంట్ సభ్యులకు అందించాలని అన్నారు. సుగమ్య భారత్ అభియాన్ క్రింద దివ్యాంగుల కోసం ప్రజా సంచార ప్రదేశాలలో ప్రభుత్వం కల్పించిన ఇన్ ఫ్రా వివరాలను ఆడిట్ చేయాలని అన్నారు.

జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా అవుతున్న కోడిగుడ్లు, పాలు, ఇతర పోషకాహారం వినియోగం నాణ్యతను పరిశీలిస్తూ నివేదిక అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు.

జిల్లాలో 5 మండలాలు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పైలెట్ ప్రాజెక్టు క్రింద చిన్నారి కార్యక్రమం ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో పిల్లల హెల్ప్ లైన్, డ్రగ్స్ వినియోగం, బాల్య వివాహాల నివారణ మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం చేపట్టామని అన్నారు.

జిల్లాలో పండే పంటల ఆధారంగా ఏర్పాటు చేయడానికి అవకాశం గల పరిశ్రమల స్టడీ నిర్వహించామని అన్నారు. ఎథనాల్ ఫ్యాక్టరీ, పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ, రైస్ మిల్లర్ల క్లస్టర్లు, పౌల్ట్రీ, కారం తయారీ కేంద్రం, మొదలగు పరిశ్రమల ఏర్పాటుకు మన జిల్లాలో మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం, ముద్రా రుణాలు, పిఎంఎఫ్ఎంఈ, ముద్రా రుణాలు మొదలగు అంశాలపై ప్రచారం కల్పిస్తూ, అవసరం ఉన్న ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసేలా చూడాలని, రుణాలు పొందేందుకు ఏ దరఖాస్తులు సమర్పించాలి, మొదలగు వివరాలను ఆసక్తి గల వారికి తెలియజేయాలని అన్నారు. జిల్లాలోని విద్యాసంస్థలకు సరఫరా చేసే బియ్యం నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు సూచించారు. అక్రమ బియ్యం తరలింపు నివారణకు తీసుకుంటున్న చర్యలు మరింత ఎన్ ఫోర్స్ మెంట్ ఉండాలని అన్నారు. ప్రస్తుతం సన్న రకం ధాన్యం 500 రూపాయలు క్వింటాల్ బోనస్ అందిస్తున్న నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.

సన్న రకం బోనస్ లో అవకతవకలను అరికట్టేందుకు ధాన్యం నాణ్యతతో పాటు సన్న రకం ధాన్యం రైతు ఆ గ్రామంలో పండించారని, ఇంత దిగుమతి వచ్చిందని వ్యవసాయ విస్తరణ అధికారులు ధృవీకరించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గ కేంద్రాలలో కూడా సదరం క్యాంప్ నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం లక్షా 50 వేల పైగా వివిధ రకాల పెన్షన్లు అందుతున్నాయని, మరో 15 వేల వరకు పెన్షన్లు జారీ చేయాల్సి ఉంటుందని, ఇందులో డయాలసిస్ పేషెంట్లు కూడా ఉన్నారని, ప్రభుత్వం నుంచి నూతన పెన్షన్ మంజూరు కొరకు ఆదేశాలు వచ్చిన వెంటనే నూతన పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

ఇంటి స్థలం లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు అనువైన స్థలాలను ఎంపిక చేస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా ఇండ్లు లేని ప్రజలు ఎంతమంది ఉన్నారు, అందులో నిరుపేదలు ఎంతమంది మొదలగు ప్రాథమిక సర్వే నిర్వహించామని కలెక్టర్ వివరించారు. జిల్లాలోలబ్ధిదారులకు పంపిణీ చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అప్రోచ్ రోడ్, ఇతర మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు.నూతన డీఎస్సీతో మన జిల్లాలో 500 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు వచ్చారని అన్నారు. ఉపాధ్యాయుల కొరత లేనందున పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలో కనీస మౌళిక వస్తువులు కల్పించామని అన్నారు. పాఠశాల నిర్వహణ కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తున్నామని అన్నారు.

ప్రోటోకాల్ ఉల్లంఘనలను ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించడానికి వీలు లేదని , సంబంధిత అధికారులపై వెంటనే చర్యలు తీసుకొని నివేదికను సత్తుపల్లి ఎమ్మెల్యేకు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

సమావేశంలో లిసత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూలి అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే కోడిగుడ్ల నాణ్యతను తనిఖీ చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల నుంచి పాలు, ఆయిల్ దుర్వినియోగం అవుతున్నాయని అధికారులు దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. చిన్న, సూక్ష్మ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందేంచే సబ్సిడీలు, రుణాలు మొదలగు అంశాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు. పిఎంఎఫ్ఎంఈ ద్వారా గిరిజనులను పారిశ్రామికవేత్త తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశం గురించి తెలియజేస్తూ ఆసక్తి గలవారు అంది పుచ్చుకునేలా చూడాలని అన్నారు.

మిల్లుల దగ్గర ధాన్యం నాణ్యతపై ఎటువంటి కొర్రిలు జరగకుండా చూడాలని, రైతులకు ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యతను పరిశీలించి కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. సదరం సర్టిఫికెట్ల జారీ కోసం ఖమ్మం జిల్లా కేంద్రానికి రావాల్సి ఉందని, ఇది దివ్యాంగులకు చాలా ఇబ్బందిగా ఉందని, నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో కూడా నిర్వహించాలని ఎమ్మెల్యే తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మౌళిక వసతుల కల్పన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హెడ్ మాస్టర్ కు అనుకూలంగా రిపోర్ట్ తయారు చేసి, సస్పెన్షన్ కు గురైన హెడ్మాస్టర్ ను అదే పాఠశాలలో ఎలా పోస్టింగ్ ఇచ్చారని, ఫిర్యాదు చేసిన తన అభిప్రాయం అడగకుండా విచారణ రిపోర్టు ఎలా రూపొందించారని అన్నారు. అదే హెడ్ మాస్టర్ నేడు పిల్లలతో సొంత పనులు చేయిస్తున్నారని, పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నట్లు అన్నారు.

సత్తుపల్లిలో మంజూరు చేసిన ఆసుపత్రి నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తవుతాయి మొదలగు వివరాలను ఆరా తీశారు. పనులు పూర్తి చేయడంలో ఆలస్యంచేస్తున్న కాంట్రాక్టర్ కు నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు ఎలా అప్పగించారని, సింగల్ టెండర్ ఎలా అనుమతి ఇస్తున్నారని ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించారు. రోడ్డు మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయని అన్నారు. సత్తుపల్లి నుంచి కొవ్వూరు దారి మధ్యలో రైల్వే లైన్ దగ్గర ఆర్.ఓ.బి లేదా అండర్ బ్రిడ్జి మంజూరు చేయాలని కోరారు.

సమావేశంలో లివైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూలి వైరా బ్రిడ్జి మరమ్మత్తు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, అక్కడ ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, ఇది అత్యంత ప్రాధాన్యతగా భావించి పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు.

గత 10 సంవత్సరాల కాలంలో పేదలకు ఇండ్లు మంజూరు కాలేదని, రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఇసుక తరలింపు అవకాశం కల్పించాలని అన్నారు.

స్టీల్ ప్లాంట్ రైల్వే లైన్, ఖమ్మం ఇల్లందు దారిలో రైల్వే లైన్ ఉందని, ఇక్కడ ఆర్.ఓ.బి. లేదా అండర్ బ్రిడ్జి మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామాల్లో గతంలో వేసిన విద్యుత్ స్తంభాలు మాత్రమే ఉన్నాయని, నూతన విద్యుత్ స్తంభాలు అవసరమున్న చోట వేయాలని ఎమ్మెల్యే అధికారులను సూచించారు.ఈ సమావేశంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య,శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు విస్తరణ కాంగ్రెస్ ప్రభుత్వం తోటే సాధ్యం ఎమ్మెల్యే

ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 22(అక్షరం న్యూస్)

ఓదెల మండలం కేంద్రంలో మడక నుండి ఓదెల మల్లిఖార్జున స్వామి దేవాలయం వెళ్లే ప్రధానమైన రహదారి వెడల్పు కోసం గ్రామస్తుల అభిప్రాయం సేకరణతో రోడ్డు వెడల్పుతో పాటు డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం కోసం గ్రామానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా స్థానిక నాయకులతో పాటు కలిసి గ్రామంలో పర్యటించారు ఈ సందర్భంగా గ్రామాలలో ఉన్న రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని పరిశీలించారు రైల్వే గేట్ నుండి ఓదెల బస్టాండు మరియు మడకకు వెళ్లే చివరి దారి వరకు పరిశీలన చేసి దాని యొక్క కొలతలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ విజయ రమణారావు మాట్లాడుతూఓదెల గ్రామస్తుల సహకారంతోని ఆలోచన విధానంతో రాజకీయ పార్టీలకు అతీతంగా అభివృద్ధి జరగలానే ఆకాంక్షతోని గ్రామంలో పెద్దలందరు కూడా ముందుకు రావడం చాలా సంతోషం నియోజకవర్గ శాసనసభ్యుడిగా స్వాగతిస్తున్న





రోడ్డు వైడానింగ్ చేసి బి.టి.రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం గ్రామస్తులు కోరిక మేరకు 36 ఫిట్లతో రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అలాగే 3 నుండి 4 రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభించుకోవడం జరుగుతుందని అలాగే గ్రామ ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా తెలిపారు..ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య జిల్లా పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ జగదీష్ స్థానిక ఎంపీడీఓ, జి తిరుపతి గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీవో, పాషా కార్యదర్శి కాంగ్రెస్ మండలం పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి. సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ నాయకులు చికట్ల మొండయ్య బోడకుంట శంకర్ బడకుంటి చిన్నస్వామి సింగిల్ విండో డైరెక్టర్లు చింతం కుమారస్వామి. బొంగోని శ్రీనివాస్ పెద్దపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపతి సదానందం నాయకులు మధు గడిగొప్పుల సంతోష్ ఎండి సర్వర్ మినుగు సంతోష్ క్యాతం వెంకన్న పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ నాయకులు పడాల రాజు రెడ్డి రజనీకాంత్ గోపు నారాయణరెడ్డి అంబాల కొమురయ్య తో పాటు పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# రూ.16.70కోట్లతో పలు బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు

- పెనుబల్లి బ్రిడ్జి నిర్మాణానికి రూ.6.50కోట్లు మంజూరు
- సోములగూడెం బూడిదవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.4కోట్లు మంజూరు
- బేతంపూడి-నాణ్యతండ రోడ్డు, బ్రిడ్జికి రూ.2.50కోట్లు మంజూరు
- మారుమూల ప్రాంతాల అభివృద్ధి అహర్నిశలు శ్రమిస్తా ఎమ్మెల్యే : కూనంనేని



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.22/ అక్షరం న్యూస్‌బీ మారుమూల ప్రాంతాల అభివృద్ధి అహర్నిశలు శ్రమిస్తా ఎమ్మెల్యే కూనంనేని పేర్కొన్నారు. పట్టణంలోని పాతకొత్తగూడెం నుంచి చుంచుపల్లి మండల పరిధిలోని పెనుబల్లి రహదారిలో శిథిలావస్థకు చేరిన బ్రిడ్జి నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించిన కూనంనేని ప్రతిపాదనలు అందించిన ఫలితంగా బ్రిడ్జి, రోడ్డు నిర్మాణానికి రూ.6.50కోట్లు మంజూరయ్యాయి. నంద్యాతండా మీదుగా బేతంపూడి నుంచి నల్లవాగు వరకు రోడ్డు, బ్రిడ్జి నిర్మాణంకోసం రూ.1.80కోట్ల మంజూరి లభించింది, పాల్వంచ మండలంలోని సోములగూడెం రోడ్డు, బ్రిడ్జి నిర్మాణంకోసం రూ.4.00కోట్లు, లక్ష్మీదేవిపల్లి మండలంలో గడ్డిగుట్ట తండా మీదుగా తెలగరామవరం నుంచి పులిగుండం తండా వరకు బిటి రోడ్డు నిర్మాణానికి ఒక కోటి, పాల్వంచ మండలంలో పుల్లాయిగూడెం నుంచి ప్రభాత్ నగర్ వరకు గతంలో రూ.కోటి మంజూరు కాగా మరో రూ.70లక్షలు, లక్ష్మీదేవిపల్లి మండలంలోని సీతారాంపురం గ్రామం నుంచి రూప్లా తండా రోడ్డులో రూ.1కోటితో బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గంలో రవాణా వ్యవస్థను మెరుగుపర్చేందుకు కృషిచేస్తున్నామని, నిర్లక్ష్యానికి గురై శిథిలావస్థకు చేరిన రహదారులు, బ్రిడ్జిల పునర్నిర్మాణానికి సంబంధిత మంత్రులు, అధికారులకు ప్రతిపాదనలు అందించి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, తాజాగా రూ.16.70కోట్ల సిఆర్ఆర్ నిధులు మంజూరయ్యాయని, ఈ నిధులతో త్వరలో పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. మారుమూల పల్లెల అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషిచేస్తున్నామని, ప్రతి గ్రామం మెరిసేలా..మురిసేలా అభివృద్ధి చేసి ప్రజలముందు ఉంచుతామని కూనంనేని స్పష్టం చేశారు.

# హైడ్రా బాధితులకు బీజేపీ అండ



నేడు బీజేఎంపీ హైడ్రా బాధితులను పరామర్శించనున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ నాయకులు

పాకిస్థాన్ కు చెందిన ఓ వ్యక్తికి మూసి ప్రాజెక్టును ఎలా అప్పగిస్తారు అన్ని ప్రశ్నించారు.?

ఈ నెల 23 మరియు 24వ తేదీ లో మూసి ప్రాంతాల్లో బిజెపికి చెందిన కేంద్ర మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు నాయకులు పర్యటిస్తారని తెలిపారు.

ఈ నెల 25వ తేదీన మూసి బాధితులతో ఇందిరపార్క్ ధర్నా చౌక్ వద్ద రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించింది

గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్లు అప్పుల పాలు చేసింది.

హైడ్రాను తీసుకొచ్చి నోటీసులు ఇవ్వకుండా పేద ప్రజల నివాసాలను కూల్చివేతలు చేస్తున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మూసి పక్కన నివసిస్తున్న 1000 కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉంది.

మూసి సుందరికరణకు బిజెపి వ్యతిరేకం కాదు

మూసికి రెండు వైపుల రిటర్నింగ్ వాల్ కడుతూ మూసిని డెవలప్మెంట్ చేయాలన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏలాంటి ప్రాజెక్టు రిపోర్ట్ లేకుండా పేద ప్రజల ఇన్లు కూల్చివేతలు చేస్తున్నారు.

నాలుగు సార్లు ఎమ్మెల్యే గా గెలిచినా ప్రకాష్ గౌడ్ పార్టీ మారలేదు అని కోర్టుకు చెప్పే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 22/ అక్షరం న్యూస్ : హైడ్రా కారణంగా ఇళ్లు కోల్పోతున్న బాధితులకు భారతీయ జనతా పార్టీ తరపున ధైర్యం చెప్పేందుకు రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వస్తున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నియోజకవర్గం పరిధిలో హైడ్రా బాధితులు భయపడవద్దని బీజేపీ తరపున పోరాటాన్ని ముమ్మరం చేస్తామని వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్, బైరాగిగూడ, గంధంగూడ తదితర ప్రాంతాలలో మూసీ హైడ్రా ఇల్లు కోల్పోతున్న బాధితుల పలు కాలనీలలో రాజేంద్రనగర్ నియోజక వర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి పర్యటించారు. అనంతరం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ ముఖ్య నాయకులతో కలిసి విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్న ప్రకాష్ గౌడ్, హయాంలోనే మీ నాయకుల సహకారంతోనే అక్రమ లేఅవుట్ లు కాలేదా అని ప్రశ్నించారు.? కోట్ల రూపాయల కమిషన్లు పోతాయి అన్ని అందుకే అడ్డుకోలేదు అన్నారు. అక్రమ అవినీతి సంపద కాపాడుకోవడం కోసం అధికార పార్టీ లోకి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మారారు అన్నారు. విఘ్నేశ్వర కాలనీ లో 79 మంది హైడ్రా బాధితులు ఉన్నారన్నారు. రాజేంద్రనగర్ లో వెయ్యి మంది మూసి బాధితులు ఉన్నారన్నారు. బీఆర్ ఎస్ పార్టీ నుంచి వచ్చిన వారు పోరాటం చెస్తానన్నారని, ఇప్పుడు అక్రమాలను ప్రోత్సహిస్తున్నారు. 25వ తేదీన ధర్నా చౌక్ దగ్గర మూసి బాధితులతో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అవినీతికి పాల్పడుతూ నాలాలను కబ్జా చేస్తున్నారు. రియాల్టర్లతో కలిసి అక్రమ లేఅవుట్ ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లో నిర్మాణాలు చేస్తుంటే డబ్బులకు ఆశపడి అక్రమాలకు సహకరించారన్నారు. మూసీ బాధితులను పరామర్శించిన పాపాన పోలేదని, ప్రజలందరూ మిమ్మల్ని గమనిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుతావని ఎద్దేవా చేశారు. అక్రమ సంపదన కాపాడుకోవడం కోసం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పార్టీ మారారన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు చిత్త శుద్ధి ఉంటే నార్సింగి చౌరస్తాలో నల్లచెరువు, పెద్దవాగుపైన నిర్మించిన స్నాప్ 2024 ను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కూల్చివేతలు చేసి మూసి ప్రక్షాళన కోసం మాట్లాడాలన్నారు. పేద ప్రజలు నష్టపోయే విధంగా ఉన్నారు కాబట్టి వారికీ బీజేపీ నాయకులు అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, కొమురయ్య, రాజేంద్ర నగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, బుక్క వేణుగోపాల్, బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు మహేష్ యాదవ్, మహా లింగం, కడెము, రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, శేఖర్ ముదిరాజ్, నవీన్ రెడ్డి, పవన్, సుధాకర్, భీమార్జున్ రెడ్డి, వేణురెడ్డి, ప్రశాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్‌షాకు శుభాకాంక్షల వెల్లువ

- 62వ ఏట అడుగిడిన హోంమంత్రి
- మోడీతో విడదీయరాని బంధం ఏర్పాటు




న్యూఢిల్లీ,అక్టోబర్22అక్షరం న్యూస్

బీజేపీ అపర చాణక్యుడిగాకేంద్ర హోంమంత్రి అమిత్ షా 60వ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను అభినందిస్తూ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని మోడీ అమిత్ షా బంధం కారణంగా ప్రతి ఒక్కొ అభినందనలు తెలుపుతున్నారు. గుజరాత్‌కు చెందిన అమిత్ షా 1964 అక్టోబర్ 22న ముంబైలో జన్మించారు. అతను గుజరాతీ వ్యాపారి కుటుంబానికి చెందినవాడు. షా మెహసానాలో విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత బయోకెమిస్టీ చదవడానికి అహ్మదాబాద్ వచ్చాడు. షా ఇక్కడ నుండి బయోకెమిస్ట్రీలో డిగ్రీ పూర్తి చేసాడు. అతని వ్యాపారంలో తన తండ్రికి కూడా సహాయం చేశాడు. అహ్మదాబాద్‌లోని సహకార బ్యాంకుల్లో స్టాక్ బ్రోకర్‌గా కూడా పనిచేశాడు. అది 1995, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో 182 స్థానాలకు గాను 121 స్థానాలను బీజేపీ గెలుచుకుంది. ఈ విజయంలో పార్టీ కార్యదర్శి నరేంద్ర మోదీ అవిశ్రాంత కృషికి ప్రతిఫలం లభించింది. సీనియర్ నేత కేశు భాయ్ పటేల్ ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రి పదవికి మరో పోటీదారు శంకర్ సింగ్ వాఘేలా ఈ నిర్ణయం నచ్చలేదు. ఎమ్మెల్యేల నుంచి భారీ మద్దతు ఉన్నప్పటికీ సీఎం, ఉప ముఖ్యమంత్రి కాలేకపోయారు. వాఘేలా తిరుగుబాటు చేశారు. పరిస్థితి చేయి దాటిపోవడంతో బీజేపీ కేంద్ర నాయకత్వం రంగంలోకి దిగింది. 1995లో నరేంద్రమోడీని గుజరాత్ నుంచి ఢిల్లీకి రీకాల్ చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్లిష్ట సమయంలో, పార్టీ హైకమాండ్ నుండి చాలా మంది సహచరుల వరకు అందరూ నరేంద్ర మోడీని విడిచిపెట్టినప్పటికీ, ఒక వ్యక్తి ఎల్లప్పుడూ ఆయనతో ఉన్నారు.. అయనే అమిత్ షా. అక్కడి నుంచి వారి స్నేహం మరింతగా పెరిగింది. సోహ్రాబుద్దీన్ బూటకపు ఎన్‌కౌంటర్ ఆరోపణల కారణంగా 2010లో అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. 2010 జూలై 25న సీబీఐ అరెస్టు చేసింది. దాదాపు మూడు నెలల పాటు జైలులో ఉండాల్సి వచ్చింది. షా జైలుకు వెళ్ళిన తరువాత, మోదీ అతనిని జైలు నుండి బయటకు తీసుకురావడానికి ప్రయత్నించారు. ఆ సమయంలో షా కుటుంబానికి మోదీ అండగా నిలిచారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా అమిత్ షా గుజరాత్‌లో అడుగుపెట్టకుండా నిషేధం విధించారు. అయితే ఈ కేసులో అమిత్ షాకు క్లీన్ చిట్ లభించింది. ఈ రెండు ఘటనలు మోదీ, షా మధ్య స్నేహం బంధం బలపడింది. అప్పటినుంచి మోడీ సిఎం కావడంతో ఇక తిరుగులేకుండా పోయింది. ఇద్దరి మధ్య బంధం బలోపేతం అయ్యింది. గుజరాత్ నుంచి కేంద్రానికి ఇద్దరూ దిగుమతి అయ్యారు. మోడీతోపాటే కేబినేట్‌లో షా చోటు దక్కించుకున్నారు.

## సౌమ్యనాథ ఆలయం బహు ప్రాచుర్యం

**ఇక్కడి ఆలయం చేపపై అనేక కథనాలు**

**కలియుగాంతానికి ఇదే ముఖ్యమని ప్రచారం**



రాజంపేట,అక్టోబర్22అక్షరం న్యూస్

యుగాంతం గురించి బ్రహ్మంగారు కాలజ్ఞానంలో తెలుపుతుంది. మరి కొన్ని పురాణాలూ యుగాంతం గురించి చెబుతూనే వచ్చాయి. ఐతే యుగంతాం గురించి సౌమ్యనాథ స్వామి ఆలయంలోని చేప కూడా చెబుతుంది. స్వామివారి ఆలయంలో అంతర్ భాగంలో పైన ఒక రాతిపై చేప ఆకారాన్ని శిల్పంగా చెక్కారు. అక్కడ మత్స్య ఆకారాన్ని చెక్కడానికి పెద్ద చరిత్ర ఉంది. అక్కడి వేద పండితులు చెప్పే విషయాల ప్రకారం భవిష్యత్తులో భారీ వరదలతో ఈ ఆలయంలో లోపలికి నీరు చేరుకుంటుందని, ఆ నీరు ఈ చేపని తాకిన వెంటనే ఆ చేపకి ప్రాణం వచ్చి నీటిలో ఈదుతుందని పురాణాలు చెబుతున్నాయని వేదపండితులు అంటున్నారు. అప్పుడు ఈ కలియుగం అంతం అవుతుందని స్థల పురాణం చెప్తోందని అంటున్నారు. ఇంతకీ చేపకు జీవం వస్తుందా కలియుగం అంతం అవుతుందా అనేది శాస్త్రీయం. ఇది ఏమైనా కలియుగ అంతంపై అనేక పురాణాలు ఉన్నాయి అందులో ఇది ఒకటి. ఇదంతా అటుంచితే అన్నమయ్య జిల్లా నందలూరు మండల కేంద్రంలో సౌమ్యనాథస్వామి దేవాలయానికి బాగా ప్రాశస్త్యం ఉంది. 11వ శతాబ్దానికి చెందిన ఈ పురాతన దేవాలయం 10 ఎకరాల విస్తీర్ణం కలిగి 108 స్తంభాలతో నిర్మించబడింది. ఈ దేవాలయంలో 108 ప్రదక్షిణలు చేసి స్వామి వారిని మొక్కుకుంటే కోరిన కోర్కెలు తీరుస్తాడని భక్తుల విశ్వాసం. సౌమ్యనాథ స్వామి ఆలయానికి విశేష చరిత్ర ఉంది. ఈ ఆలయం స్థానిక ఇతిహాసాలు మరియు ఈ ప్రాంతంలోని ఆధ్యాత్మిక సంప్రదాయాలతో ముడిపడి ఉంది. ఆలయ వాస్తుకళకు ఆదరణ పొందిన చోళ రాజవంశ పాలనలో ఈ ఆలయం నిర్మించబడిందని నమ్ముతారు. శతాబ్దాలుగా ఈ ఆలయం విష్ణు భక్తులకు అతి ముఖ్యమైన ప్రదేశం. స్వామ్యనాథస్వామి ఆలయ నిర్మాణమే ఒక అద్భుతం సౌమ్యనాథుని గర్భగుడిలో ఎలాంటి దీపం లేకపోయినా మూలవిరాట్టు ఉదయం

నుండి సాయంత్రం వరకు దేదీప్యమానంగా వెలుగొందే విధంగా ఆలయ నిర్మాణం జరగడం ఇక్కడ ప్రత్యేకత. ఆలయంలో కొన్ని శాసనాలపై సూర్య చంద్ర చిహ్నాలు ఉన్నాయి. ఆలయ కుడ్యాలపై మత్స్య, సింహ తదితర చిహ్నాలు ఉన్నాయి. ఆలయంలోని శిల్ప కలలకు ఎంతో పురాతన చరిత్ర దాగి ఉంది. అంతే కాదు కలియుగం అంతానికి చేపకు సంబంధం కూడా ఉందంటారు.

# మద్యం ఆదాయ మత్తులో ప్రభుత్వాలు !

అక్టోబర్22అక్షరం న్యూస్

ఉమ్మడి ఎపిలోని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా మద్యాన్ని ఆదాయంగా చూస్తున్నా యే తప్ప..మరోటి కాదు. మద్య నిషేధంతో ప్రజలకు మేలు చేసే ఆలోచనలు తేకుండా పోతున్నాయి. తమ ఎన్నికల హామీల అమలు, రాష్ట్రాన్ని నడిపేందుకు మద్యం ప్రధాన ఆదాయవనరుగా మారింది. ఈక్రమంలో మద్య నిషేధం కావచ్చు..పరిమిత మద్యం విధానం కావచ్చు..అమలు కావడం లేదు. మద్యంతో సంసారాలు గుల్ల అవుతున్నాయి. ప్రజలు తాగుడుకు బానిసలు అవుతున్నారు. ఇవేవీ ప్రభుత్వం ఆలోచించ డం లేదు. ముఖ్యంగా యువత గుట్కా, మద్యం, మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటికి బానిసలు అవుతున్నారు. దీనినుంచి బయటపడే ఆలోచన చేయడం లేదు. నిజానికి మద్యాన్ని నియంత్రించాలి.అందరికీ అందుబాటు లో ఉంచకుండా చూడాలి. తాగుడు వల్ల కుటుంబాలు సర్వ నాశనం అవుతాయని, నేరాలు పెరుగు తాయని, ముఖ్యంగా మహిళలపై హింస పెచ్చరిల్లుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. నేపథ్యంలోనే మద్యనిషేధం, మద్యంపై నియంత్రణ వంటి డిమాండ్లు ముందుకొచ్చాయి. మనకున్న సామాజిక, ఆర్థిక పరిస్థితులరీత్యా ఇలాంటి సమాజ, కుటుంబ శ్రేయస్సుకు దోహదపడే మద్యం విధానాన్ని అనుసరించాలి. ఆదాయాన్ని పెంచుకోవటానికో, మద్యం ప్రియులను సంతృప్తిపరచటానికో, అనుయా యుల ఆదాయ వృద్ధికో మద్యం పాలసీ ఉండరాదు. కుటుంబ పోషణకే చాలీచాలని ఆదాయాలతో సతమతమవుతున్న కోట్లాదిమంది పేదలూ, సామాన్యులూ ఉన్న సమాజం మనది. అలాంటి కుటుంబాలు మరింతగా దిగజారిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! మద్యపానాన్ని నిరుత్సాహపరిచే దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు సాగాలి. కానీ అలా జరగడం లేదు. గంజాయి, మత్తు పదార్థాలను అరికట్టే క్రమంలో మద్యం నియంత్రణపైనా ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. దీనిని ఆదాయంగా చూడకుండా ప్రజల జీవితాలను గుల్ల చేసేదిగా చూడాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్లు పాలించిన జగన్ మద్యాన్ని సొంత ఆదాయవనరుగా చేసుకుని చీప్ లిక్కర్ అమ్మకాలతో వేలకోట్లు దండుకున్నారని విపక్ష టిడిపి, బిజెపిలు ఆరోపించాయి. మద్యం కొత్త బ్రాండ్లు వచ్చాయి. ఆదాయం దండిగా పెరిగింది. కానీ అభివృద్ధి మాత్రం జరగలేదు. ఇలా చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో కూడా మద్యనిషేధమో లేదా పాక్షిక నిషేధమో ఎజెండాగ లేకుండా పోయింది. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన నూతన మద్య విధానం తాగుడును మరింత ప్రోత్సహించేదిగా ఉండడం ఆందోళన కరం. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన మద్యాన్ని, నాణ్యమైన విధానాన్ని తీసుకొస్తామని ఈ సందర్భంగా మంత్రులు చేసిన ప్రకటనలో నిజాయితీ కనిపించడం లేదు. నాణ్యత మాటల్లోనే కానీ, విధానంలో కనపడలేదు. పాత సిండికేట్ విధానాన్ని ఈ కొత్త పాలసీ మళ్లీ తెర మీదికి తెచ్చే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వ దుకాణాల స్థానే ప్రయివేటు మద్యం షాపులను తీసుకురావడమంటేనే మద్యం అమ్మకాలను విచ్చలవిడిగా ప్రోత్సహించటం అవుతుంది. అధికార పార్టీకి చెందిన వారే పోటీపడి మద్యం దుకాణాలు దక్కించుకున్నారు. దీనిని సిఎం చంద్రబాబు కూడా అంగీకరించారు. మద్యం వ్యాపారులు సిండికేటుగా ఏర్పడి, పోటాపోటీగా అమ్మకాలను సాగించటానికి అవకాశం ఇచ్చినట్టవుతుంది. ఇలా వీధివీధినా మద్యం సులభంగా లభ్యం కావడం అనేది ఏ రకమైన అభివృద్ధి అన్నది ప్రబుత్వ పెద్దలు చెప్పాలి. ఇది ఓరకంగా ప్రజలను ఈ ఊబిలోకి లాగడమే తప్ప మరోటి కాదు. రెక్కాడితే కానీ డొక్కాడని వారు సంపాదించిన రోజువారీ కూలీని మద్యానికి తగలేస్తున్నారు. మద్యం ప్రియుల ఆరోగ్యాన్ని, కుటుంబ జీవనాన్ని నాశనం చేస్తుందే తప్ప ఆరోగ్యకర సమాజానికి బాటలు వేయడం లేదు. ఎన్నికల సమయంలో మద్య నిషేధమూ, నియంత్రణ ప్రచారాస్త్రాలు అయితే, 2024 ఎన్నికల వేళ రాష్ట్రంలో నాణ్యమైన మద్యం దొరకటం లేదన్న మద్యం ప్రియుల ఫిర్యాదు ఒక ప్రచారాంశంగా మారింది. నాణ్యమైన మద్యం, బ్రాండెడ్ మద్యం, తక్కువ ధరకు మద్యం అన్న హామీలను స్వయంగా చంద్రబాబే వినిపించారు. అధికారంలోకి వచ్చాక మద్యం మీద కూడా శ్వేతపత్రం ప్రకటించి, జగన్ ప్రభుత్వం అనుసరించిన విధానం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రూ.18,860 కోట్ల మేర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. జగన్ మద్య నిషేధం తీసుకొస్తామని చెప్పి మోసగించారని, నాణ్యత లేని మద్యం అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారంటూ ఘాటుగానే విమర్శించారు. ఈ క్రమంలో ఇప్పుడు మద్యం అమ్మకాలు పెంచాలి...ఆదాయం సమకూర్చుకోవాలన్న ధోరణిలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. మద్యం ధరలు కొంత మేర తగ్గించటం, అమ్మకాల సమయాన్ని రాత్రి 9 నుంచి 10 గంటలకు పొడిగించటం, దాదాపు 4 వేల ప్రయివేటు మద్యం షాపులను ఏర్పాటు చేయటం తాము కనుగొన్న పరిష్కారాలుగా కూటమి ప్రభుత్వం ప్రకటించింది. నిజానికి దేశంలోనే అత్యధికంగా తాగుతున్న పురుషులున్న తెలంగాణా రెండోస్థానంలో ఉండడం సిగ్గుచేటు. ఇప్పుడు ఎపిలో కూడా మద్యం ప్రియులు పెరిగి ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరే ఛాన్స్ ఉంది. బ్రాండ్ మద్యాన్ని అంతటా అందుబాట్లోకి తేవటమే ఈ కొత్త పాలసీ ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. మొత్తానికి మద్యం విధానం అన్నది ప్రభుత్వాల మనుగడకు అవసరం. ప్రధాన ఆదాయ వనరుగా మద్య ఆదాయం బలపడింది. అందుకే ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాన్ని, ముఖ్యంగా కుటుంబాల స్థితిగతులను పట్టించు కోవడంలేదు. మద్యం దుకాణాలు పరిమిత సంఖ్యలో ఉండడం, వాటిని ప్రభుత్వమే నిర్వహించటం, పరిమిత వేళల్లో పనిచేయడం, డ్రై డే పాటించటం వంటివి మద్యపానంపై నియంత్రణకు దోహదపడతాయి. గుజరాత్ తరవాత బీహార్‌లో ఇప్పుడు మద్య నిషేధం అమలవుతోంది. గతంలో ఉమ్మడి ఎపి రాష్ట్రంలోనూ మద్య నిషేధం అమలయ్యింది. మహిళలు పెద్దఎత్తున ఉద్యమించి మద్యనిషేధాన్ని అమలు చేయించు కున్నారు. కానీ కొన్ని కేసులు చూపి చంద్రబాబు నాయుడు దాని దుంపతెంచాడు. ఇప్పుడేమో తక్కువ ధరకే మద్యం విక్రయాలు జరుగుతాయని ప్రభుత్వం చెబుతోంది. గత ఐదేళ్లుగా అందుబాటులో లేని డిజిటల్ పేమెంట్స్ సైతం చేయవచ్చు. దాంతో నగదు చెల్లింపు సమస్యకు చెక్ పెట్టింది కూటమి ప్రభుత్వం. నిబంధనలు కచ్చితంగా పాటించాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని మద్యం షాపు నిర్వాహకులను హెచ్చరించారు. మద్యం షాపులు గెలుచుకున్న వారు వచ్చే రెండేళ్లు నిర్వహణకు అనుమతి ఉంటుంది.

# ఇసుకలో దళారీ రాజ్యం

- **నిర్మాణాలపై ఇసుక ధరల ప్రభావం**
- **అడిగినంత ఇవ్వనిదే కదలని లారీలు**
- **రీచ్ నుంచి నగరానికి చేరే వరకు తడిసి మోపెడు**



కరీంనగర్,అక్టోబర్22అక్షరం న్యూస్

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా...తెలంగాణలో ఇసుక విధానంలో మార్పు రాలేదు. దోచుకున్నవాడికి దోచుకున్నంత అన్న చందంగా ఇసుకను ఎత్తి పోస్తున్నారు. రీచ్ మొదలు ఎత్తి అమ్మనే వరకు వివిధ స్టేజీల్లో దళారులు దందాలు సాగిస్తున్నారు. అందినకాడికి దోచుకుంటున్నారు. దీంతో కొనుగోలు దారుపై భారం పెరుగుతోంది. నిర్మాణ రంగంపైనా ప్రభావం పడుతోంది. మరోవైపు ఇసుకరీచ్‌ల వద్ద కాంట్రాక్టర్‌లు లారీల నుంచి అధికంగా వసూలు చేస్తున్నారు. అక్కడ పనిచేసే పిఓలు సైతం ముక్కుపిండి మరీ వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో లారీకి ఇసుకను ఎత్తడానికి అదనంగా రూ.6 వేలు లారీల

యజమానులు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీనివల్ల ఇసుకను అధిక ధరకు అమ్మాల్సి వస్తుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇసుక, సిమెంట్ ధరలతో నిర్మాణ ధరల్లో కూడా భారీ పెరుగుదల కనిపిస్తోంది. దీంతో రియల్ ఎస్టేట్ రంగంపైనా తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇసుకలో తలా ఓ చేయి వేసి దోచుకోవడంతో కొనుగోలు ధర రెట్టింపు అవుతోంది. ఇప్పటికే ఈ విషయమై టిజిఎండిసి అధికారులకు ఫిర్యాదు చేశామని వారు పేర్కొంటున్నారు. అయితే అక్రమాలపై ఫిర్యాదులు అందినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇసుక రీచ్‌ల వద్ద జరిగే దోపిడీతో తాము ఇబ్బందులు పడుతున్నామని లారీల యజమానులు వాపోతున్నారు. భద్రాద్రికొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, భద్రాచలం, మంచిర్యాలలో ఈ దందా అధికంగా జరుగుతుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇసుక కోసం లారీల యజమానులు ఇసుక డిడిలను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తారు. 35 టన్నుల ఇసుకకు ప్రభుత్వానికి డిడిల రూపంలో రూ. 14,400లు, 32 టన్నుల ఇసుకకు రూ.13,100లు, 26 టన్నుల ఇసుకకు రూ.11,500లను లారీల యజమానులు చెల్లిస్తారు. అయితే ఇసుక డిడిలను కొనుగోలు చేసినప్పుడు ఏ రీచ్‌కు వెళ్లాలన్నది టిజిఎండిసి ఆ డిడిల్లో సూచిస్తుంది. ఆ డిడిలను తీసుకొని ఇసుక రీచ్‌ల వద్దకు లారీల యజమానులు వెళ్లినప్పుడు అక్కడ అదనంగా రూ.6 నుంచి రూ. 10 వేలు చెల్లిస్తేనే లారీల్లోకి ఇసుకను ఎత్తడం విశేషం. ఇలా అదనంగా డబ్బులను వసూళ్లు చేయడంతో ఒక్కో లారీ ఇసుకకు రీచ్‌ల నుంచి హైదరాబాద్‌కు తీసుకురావడానికి డీజిల్‌తో కలిపి రూ.25 నుంచి రూ.30 వేలు ఖర్చు అవుతుందని దీనివల్ల ఎక్కువ ధరకు ఇసుకను అమ్మాల్సి వస్తుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇదంతా నిర్మాణ ఖర్చు పెరగడానికి కారణం అవుతోంది. దీంతోపాటు భద్రాద్రికొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, భద్రాచలం, మంచిర్యాలతో పాటు మరికొన్ని రీచ్‌ల్లో కాంట్రాక్టర్‌లు, పిఓలు ఎక్స్‌ట్రా బకెట్ పేరుతో ఒక్కో బకెట్‌కు రూ.2 వేలు తీసుకుంటున్నారని, ఇది వద్దంటే ఇసుకను లారీల్లో వేయడానికి వారు ముందుకు రావడం లేదని లారీల యజమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాములుగా 35 టన్నుల ఇసుకకు ప్రభుత్వానికి డిడిల రూపంలో రూ.14,400లు చెల్లించి రీచ్‌ల వద్దకు వచ్చినప్పుడు లారీల్లోకి ఇసుకను ఎత్తడానికి సపరేట్‌గా రూ. 4వేలు, పట్టాదారుడికి రూ.1,000లు, జేసిబితో ఇసుకను ఎత్తినందుకు రూ.500లు, సీరియల్ నెంబర్ రాసినందుకు రూ.100, కాంటకు రూ.100, వే బిల్లుకు రూ.100ను లారీల యజమానులు చెల్లిస్తున్నారు. వీటితో పాటు అదనంగా ప్రతి లారీలో రెండు నుంచి మూడు బకెట్‌ల ఇసుకను ఒక్కో బకెట్ ఇసుకకు రూ. 2 వేలు మూడు బకెట్‌లను రూ.6 వేలను కచ్చితంగా చెల్లిస్తేనే లారీలను ఆ రీచ్‌ల నుంచి కాంట్రాక్టర్ బయటకు పంపిస్తున్నారు. యితే కాంట్రాక్టర్‌లు, పిఓలు అదనపు బకెట్‌ల పేరుతో తమను వేధిస్తున్నారని దీనివల్ల ఆర్‌టిఓలు, పోలీసులు అధికలోడ్‌తో వెళ్లే తమ లారీలను సీజ్ చేస్తున్నారని లారీల యజమానులు వాపోతున్నారు. దీంతోపాటు ప్రతిరీచ్‌ల వద్ద పనిచేపే పిఓలు ప్రతిరోజులు లక్ష రూపాయల వరకు సంపాదిస్తున్నారని వారి చెప్పింది వినకుంటే స్థానికంగా తమ లారీలను తిరగనివ్వడం లేదని లారీల యజమానులు వాపోతున్నారు. ఇప్పటికే పలు రీచ్‌ల వద్ద ఉన్న పిఓలపై టిజిఎండిసి ఫిర్యాదులు అందుతున్న చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దళారీ వ్యవస్థను అరికట్టాలని కోరతున్నారు.



# లక్కీ భాస్కర్‌గా వస్తున్న దుల్కర్ సల్మాన్




దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా వెంకీ అట్లూరి తెరకెక్కించిన చిత్రం 'లక్కీభాస్కర్'. అక్టోబర్ 31న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో దుల్కర్ వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తన అనారోగ్యం వల్ల 'లక్కీభాస్కర్' షూట్‌లో జాప్యమైందన్నారు. సినిమాల మధ్య గ్యాప్ ఎక్కువ తీసుకోవడం నాకు నచ్చదు. ఈ ఏడాది మరో రెండు సినిమాలు రిలీజ్ కావాల్సి ఉంది. కానీ, కొన్ని కారణాల వల్ల ఒక సినిమా క్యాన్సిల్ అయింది. మరొకటి చివరి నిమిషంలో వర్క్‌వుట్ కాలేదు. నా అనారోగ్యం కారణంగా 'లక్కీభాస్కర్' షూటింగ్ కూడా ఆలస్యమైంది. ఈ టీమ్ అంతా నాకు ఎంతో సపోర్ట్ చేసింది. దర్శకనిర్మాతల దగ్గర నుంచి లైట్‌మెన్ వరకు అందరూ నన్ను జాగ్రత్తగా చూసుకున్నారు. 'షూటింగ్ ఆపేద్దాం.. ఇంటికి వెళ్లండి' అని చెప్పేవారు. కానీ, అంత పెద్ద భారీ సెట్ వేసి చిత్రీకరణ చేస్తున్నప్పుడు నా కోసం అది ఆగిపోకూడదు కదా.. అందుకే ఎంత నొప్పిగా ఉన్నా షూటింగ్‌లో పాల్గొన్నా' అని దుల్కర్ చెప్పారు. ఈ విషయంపై వెంకీ అట్లూరి మాట్లాడుతూ.. 'సాధారణంగా నటీనటులు 10 గంటలు పని చేయగలరు. కానీ, దుల్కర్ ఒక్కోరోజు 15 గంటల దాకా వర్క్ చేశారు. ఆయన బాధ చూసి మేము ఇబ్బంది పెడుతున్నామేమో అనిపించింది. షూటింగ్ కంటే ఆరోగ్యం ముఖ్యమని ఎన్నోసార్లు చెప్పాం. అయినా వినలేదు. సినిమాపై దుల్కర్‌కు ఉన్న అంకితభావం అలాంటిది. మేమంతా ఒకే కుటుంబంలా ఉంటాం' అని వివరించారు. 'లక్కీభాస్కర్' విషయానికొస్తే.. వెంకీ అట్లూరి దర్శకత్వంలో డ్రామా థ్రిల్లర్‌గా ఇది రూపొందింది. దుల్కర్ టైటిల్ రోల్‌లో కనిపించనుండగా.. మీనాక్షి చౌదరి , అయేషా ఖాన్ కీలకపాత్రల్లో నటించారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ఈ




చిత్రం విడుదల కానుంది. దీని గురించి నిర్మాత మాట్లాడుతూ.. బ్యాంకింగ్ నేపథ్యంలో కుటుంబ భావోద్వేగాలతో నడిచే ఈ చిత్రం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందన్నారు. ఇటీవల విడుదల చేసిన ట్రైలర్ ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది.



## మహేష్‌తో సినిమా.. క్లాసులకు రాజమౌళి

మహేశ్‌బాబు హీరోగా ఎస్.ఎస్.రాజమౌళి 'ఎస్ఎస్ ఎంబీ29' వర్కింగ్ టైటిల్‌లో ఈ చిత్రం రూపొందిం చనున్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్, పాన్ వరల్డ్ స్థాయిలో పాపులర్ అయిన ఆర్టిస్ట్‌లతో యాక్షన్ అడ్వెంచర్‌గా ఈ చిత్రం రూపొందనుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. తాజాగా రాజమౌళి ఆసక్తి కర విషయాలు వెల్లడించారు. ఓ అంతర్జాతీయ కార్య క్రమానికి హాజరైన ఆయన.. మహేశ్‌తో తీస్తున్న సినిమా గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చిత్రంలో ఆర్ఆర్ఆర్‌లో ఉన్న జంతువుల కంటే ఎక్కువ జంతు వులు ఉంటాయని చెప్పారు. 'నాకు జంతువులంటే ఇష్ట ం. 'ఆర్ఆర్ఆర్'తో సహా గతంలో నేను తీసిన సినిమా ల్లో జంతువును ఉపయోగించాను. ఒక విషయం అయి తే కచ్చితంగా చెప్పగలను. 'ఆర్ఆర్ఆర్' కంటే ఎక్కువ జంతువులు నా నెక్ట్స్ మూవీస్‌లో ఉంటాయి' అని అన్నారు.



## రామ్‌చరణ్ మైనపు విగ్రహం ఆవిష్కరణ ఎప్పుడంటే..

**గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ అరుదైన గౌరవం దక్కించుకున్నారు. ప్రతిష్ఠాత్మక మేడమ్ టుస్సాడ్స్‌లో ఆయన మైనపు విగ్రహం ఏర్పాటు చేయనున్నారు. సింగపూర్‌లోని మ్యూజియంలో చరణ్‌తోపాటు ఆయన పెంపుడు శునకం రైమీ విగ్రహాన్ని కూడా పెట్టనున్నారు. దీనికి సంబంధించిన ఫొటోషూట్, కొలతలు తీసుకోవడం ఇప్పటికే పూర్తయింది.రామ్ చరణ్ విగ్రహాన్ని సింగపూర్‌లోని తమ మ్యూజియంలో వచ్చే ఏడాది వేసవిలో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.**




ఈ విషయాన్ని టుస్సాడ్స్ టీమ్ అబుదబి వేదికగా జరిగిన 'ఐఫా' వేడుకలో వెల్లడించారు. తాజాగా దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. "టుస్సాడ్స్ కుటుంబంలో భాగం కావడం గౌరవంగా భావిస్తున్నా. చిన్నప్పుడు, దిగ్గజ నటులు పొందిన గుర్తింపు, మేడమ్ టుస్సాడ్స్‌లో వారి విగ్రహాలు చూసి ఆశ్చర్యపోయేవాడిని. నేను కూడా అలాంటి వారి పక్కన స్థానం సంపాదిస్తానని ఊహించలేదు. ఈ గుర్తింపు నా క్రాఫ్ట్ పట్ల నాకు ఉన్న కృషి మరియు అభిరుచికి నిదర్శనం. ఇందుకు నేను చాలా కృతజ్ఞుడిపై ఉంటాను. మేడమ్ టుస్సాడ్స్ నుంచి నాకు దక్కిన అద్భుత అవకాశమిది" అన్నారు. అయితే ఇక్కడ ఇంకో విశేషం ఉంది. రామ్‌చరణ్‌తోపాటు ఆయన పెంపుడు కుక్క రైన్ కూడా ఉంది. క్వీన్ ఎలిజబెత్ తర్వాత పెంపుడు కుక్కతో మైనపు విగ్రహాన్ని ఆవిష్కరించే అవకాశం రామ్‌చరణ్‌కి మాత్రమే దక్కింది. దీనిపై ఆనందం వ్యక్తం చేసిన రామ్ చరణ్ "రైమీ నా జీవితంలో ఒక ముఖ్యమైన భాగం. అది కూడా ఇందులో భాగమైనందుకు చాలా ఆనందంగా ఉంది" అని అన్నారు. ఇప్పటికే టాలీవుడ్‌కు చెందిన ప్రభాస్, మహేశ్‌బాబు, అల్లు అర్జున్ మైనపు విగ్రహాలు మేడమ్ టుస్సాడ్స్‌లో కొలువుదీరిన విషయం తెలిసిందే.

## ముంబై రంజీ ట్రోఫీ నుంచి పృథ్వీ షా అవుట్




ఓపెనింగ్ బ్యాటర్ పృథ్వీ షా క్రికెట్ కెరీర్ కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ముంబై రంజీ ట్రోఫీ నుంచి ఈ క్రికెటర్ ను తొలగిస్తున్నట్టుగా టీమ్ మేనేజ్మెంట్ ప్రకటించింది. జట్టు నుంచి పృథ్వీని పక్కన పెట్టడానికి గల కచ్చితమైన కారణాన్ని చెప్పకపోయినప్పటికీ, ఫిట్ నెస్ , క్రమశిక్షణ వంటి విషయాల్లో కోచ్ ల నుంచి అతడిపై ఫిర్యాదులు వచ్చినట్టుగా తెలుస్తోంది. సంజయ్ పాటిల్ (ఛైర్మన్), రవి ఠాకర్, జీతేంద్ర థాకరే, కిరణ్ పొవార్, విక్రాంత్ యెలిగేటిలతో కూడిన ముంబై క్రికెట్ అసోసియేషన్ (%వీజూ%) సెలక్షన్ కమిటీ ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్టుగా సమాచారం. షా వైఖరితో విసుగుచెంది కనీసం ఒక్క రంజీ ట్రోఫీ ఆటకైనా షాను దూరం పెట్టాలని ప్రతిపాదించినట్టు తెలుస్తోంది.

### సెలక్టర్ల నుంచి ఒత్తిడి?

టీమ్ మేనేజ్ మెంట్ కు సైతం షా వ్యవహారం పెద్ద తలనొప్పిగా మారినట్టు తెలుస్తోంది. నెట్ సెషన్స్ ని ఏమాత్రం సీరియస్ గా తీసుకోడని.. నచ్చినప్పుడు సెషన్స్ కు రావడం అందులోనూ సమయపాలన పాటించకపోవడం వంటి కంప్లెయింట్స్ అతడిపై వినిపిస్తున్నాయి. అధిక బరువు కూడా అతడికి సమస్యగా మారింది. క్రికెట్ ను ఏమాత్రం సీరియస్ గా తీసుకోకపోవడం వల్లే మేనేజ్ మెంట్ అతడిని తొలగించినట్టుగా తెలుస్తోంది. సెలక్టర్లు కూడా ఈ క్రికెటర్ ప్రవర్తనతో విసుగు చెందడంతోనే స్క్వాడ్ నుంచి తప్పించారని అంటున్నారు. 2018లో రాజ్ కోట్ వేదికగా వెస్టిండీస్ తో జరిగిన టెస్టు సిరీస్ లోకి షా అడుగుపెట్టాడు.

### పర్సనల్ లైఫ్ కాంట్రవర్సీలు..

ఈ చురుకైన ప్లేయర్ ను ఆ తర్వాత వ్యక్తిగత జీవితంలో కాంట్రవర్సీలు చుట్టుముట్టాయి. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ సప్న గిల్ తనను షా వేధించాడంటూ కేసు పెట్టిన విషయం తెలిసిందే.

# 100 శాతం ఫిట్‌గా ఉన్నా




ప్రస్తుతం గాయం నుంచి కోలుకుని, ఎలాంటి నొప్పి లేకుండా ఉన్నానని పేసర్ మహ్మద్ షమి తెలిపాడు. 2023 వన్డే వరల్డ్‌కప్ తర్వాత అతడు గాయం కారణంగా క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. ఈనేపథ్యంలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో షమి ఆడాలని భావిస్తున్నాడు. 'నేను గతంలోలా తక్కువ దూరం నుంచి కాకుండా ఆదివారం పూర్తి స్థాయిలో బౌలింగ్ చేశాను. అలాగే 100 శాతం నొప్పినుంచి విముక్తిడినయ్యా. ఆసీస్ టూర్‌లో నేనుంటానా? లేదా? అని అంతా ఆలోచిస్తున్నారు. కానీ దానికింకా సమయం ఉంది. అంతకంటే ముందు నేను ఫిట్‌గా ఉంటూ, ఆ సిరీసకు సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉంది. అందుకే ముందుగా రంజీ మ్యాచ్‌లు ఆడాలనుకుంటున్నా' అని షమి తెలిపాడు.




## వార్నర్ యూటర్న్.. రిటైర్మెంట్ పై కీలక ప్రకటన

సిడ్నీ: ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్ కీలక అప్ డేట్ ఇచ్చాడు. భారత్ తో జరగబోయే టెస్టు సిరీస్ లో టాప్ బ్యాటింగ్ ఆర్డర్ లో ఆడేందుకు పిలుపొస్తే కచ్చితంగా ఆడతానని తెలిపాడు. ఈ ఏడాది ఆరంభంలో టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయిన వార్నర్ కు ఇప్పటివరకు 112 టెస్టుల్లో ఆడిన ఘనత ఉంది. భారత్ టెస్ట్ సిరీస్ కు ముందు షేస్ షీల్డ్ టోర్నీలో ఆడేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపాడు. ఆస్ట్రేలియా ఓపెనింగ్ కాంబినేషన్‌పై అనిశ్చితి పెరుగుతున్న సమయంలో వార్నర్ ప్రకటన కీలకంగా మారింది.

### ఫామ్ గురించి బెంగ లేదు...

'ఆస్ట్రేలియా కోసం ఆడమని జట్టు నుంచి ఎప్పుడు ఫోన్ వచ్చినా వెళ్లేందుకు నేను రెడీగా ఉన్నాను. ఆస్ట్రేలియా తన చివరి టెస్ట్ మ్యాచ్ ఫిబ్రవరిలో ఆడింది. నేను జనవరిలో ఆడాను అంతే తేడా. నా ఫామ్ విషయంలో కంగారు పడాల్సిన అవసరం లేదు' అంటూ వార్నర్ తన నిర్ణయాన్ని వెల్లడించాడు. భారత్‌తో జరగబోయే సిరీస్‌లో బ్యాటింగ్ ఆర్డర్‌లో టాప్‌లో ఉన్న ఖాళీని భర్తీ చేయడానికి ఆస్ట్రేలియాకు సరైన ప్లేయర్ దొరకడం లేదు. ఒకవేళ తనను పిలిస్తే టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నానని ఈ ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ వెల్లడించాడు. పాకిస్థాన్ టెస్టు సిరీస్ తర్వాత ఈ ఏడాది ప్రారంభంలో వార్నర్ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. అతను ఇప్పటివరకు 112 మ్యాచ్‌లలో 26 సెంచరీలు, 37 అర్ధసెంచరీలతో సహా 8786 పరుగులతో టెస్టుల్లో కెరీర్ బెస్ట్ పెర్ఫార్మెన్స్ ను అందించాడు

## ఐపీఎల్ వచ్చి.. రంజీలను ముంచింది







ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఇప్పుడెంత పాపులరో తెలిసిందే. టీ20 రాతను మార్చేసిన ఈ లీగ్ మరో సీజన్‌కు సిద్ధమవుతుంది. అంతకంటే ముందే మెగా వేలం నిర్వహించేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి ఏర్పాట్లు చేస్తోంది. ఐపీఎల్ పుణ్యమాని ఎంద రో యువ క్రికెటర్లు కోటీశ్వ రులు అయ్యారు. జాతీయ జట్టుకు ఆడాలనే తమ కలను నిజం చేసుకు న్నారు కూడా. అయితే.. మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్మా త్రం ఐపీఎల్ రాకతో దేశవాళీ క్రికెట్ మసకబారు తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాడు.

'ఐపీఎల్ ఎప్పుడంట మొదలైందో.. అప్పటి నుంచి భారత్‌లో రంజీ ట్రోఫీ కళ తప్పింది. భారత్ మాదిరిగా మరే దేశం కూడా తమ దేశవాళీ క్రికెట్‌ను చేజేతులా నాశనం చేసుకోదు. సీనియర్ ఆటగాళ్లు తమ సొంత రాష్ట్ర జట్టుకు అందుబాటులో ఉండాలి. ప్రస్తుతం భారత జట్టు న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్ ఆడుతోంది. మిగిలిన కొందరు ఎమర్జింగ్ ఆసియా కప్‌లో ఆడుతున్నారు. అంతలోనే రంజీ ట్రోఫీ మొదలైంది. కానీ, ఆటగాళ్లు ఇలా ఏదో ఒక సిరీస్‌కు వెళితే.. దేశవాళీ ట్రోఫీకి నిజంగా పెద్ద అవమానం మరొకటి ఉండదు. సీనియర్లంతా అంతర్జాతీయ షెడ్యూల్ తో బిజీగా ఉంటున్నారు. వాళ్లపై పని భారం ఎక్కువ పడకుండా చూడాలి' అని సన్నీ వెల్లడించాడు. అంతేకాదు కివీస్‌తో టెస్టు సిరీస్ ముగియగానే దక్షిణాఫ్రికాతో పొట్టి సిరీస్ ఉండడం పై గవాస్కర్ స్పందిస్తూ.. అసలు ఆ సిరీస్ అవసరమే లేదని అన్నాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609